జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 36 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్–ఇజ్రాయెల్ బంధం 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం.. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ




## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు

ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి
ప్రధాని మోదీ పర్యటనలో కుదిరిన కీలక ఒప్పందం
వేగంగా, చౌకగా మారనున్న డిజిటల్ లావాదేవీలు
క్రిటికల్ టెక్నాలజీ రంగాల్లోనూ భాగస్వామ్యానికి నిర్ణయం

# నదుల అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి

- సాగునీటి రంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- పోలవరం–నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని వెల్లడి
- "పోలవరం అతిపెద్ద ప్రాజెక్టు ఎమ్మెల్యేలందరూ ఒకసారి చూసి రావాలి
- పోలవరం వంటి పెద్ద ప్రాజెక్టు దేశంలో మరొకటి నిర్మించే అవకాశం లేదు
- ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని మా ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందించేలా చర్యలు



**అమరావతి**

గంగా–కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని సీఎం చంద్రబాబు చెప్పారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడుతూ ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుందని గంగా–కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని తెలిపారు. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది అని అన్నారు. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయని - మిగతా3లో



## పది విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

ఉత్తమ ఫలితాలు వస్తాయంటున్న ఉపాధ్యాయులు
పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులు
100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను ఇస్తోందని చెబుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
ఆహారనియమాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

**అమరావతి**

రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండటంతో మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థులు కృషి చేస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా చదువుతున్నారు. పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. - మిగతా3లో

## 'ఆపరేషన్ సిందూర్ 2.0' ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుంది

- సరిహద్దుల్లో ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్న పాకిస్థాన్ : భారత సైనికాధికారి
- ఈసారి ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' కంటే భీకరంగా ఉంటుందన్న ఎల్జీ మనోజ్ కుమార్
- తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని హెచ్చరిక




## సచివాలయం, హెచ్‌ఓడీ టవర్లలో శాఖలకు స్థలం

సిబ్బంది సంఖ్య ఆధారంగా కేటాయింపు
ఆయా శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల నుంచి వివరాల సేకరణ
కేటగిరీల వారీగా ప్రామాణిక యూనిట్ ఏరియా నిర్దేశించిన ప్రభుత్వం



**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న పలు హెచ్‌ఓడీ (విభాగాధిపతులు)ల భవనాలు, సచివాలయం, కార్యాలయాల టవర్లలో ఏ శాఖకు ఎంత స్థలం కేటాయించాలన్న అంశంపై కసరత్తులు మరింత ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. దీని కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 13న సమావేశమైంది. ఈ క్రమంలో ఆయా విభాగాలు, శాఖల్లో సిబ్బంది (కేడర్ స్ట్రెంగ్త్) వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఆ శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల్లో మంజూరు చేసిన అధికారులు, సిబ్బంది పోస్టులు (శాంక్షన్డ్ స్ట్రెంగ్త్), ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సంఖ్య (వర్కింగ్ స్ట్రెంగ్త్) వివరాల్ని గురువారం నాటికి పంపించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె. విజయానంద్ సర్క్యులర్ జారీ చేశారు. - మిగతా3లో



## ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి
- న్యాయవ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఆర్‌ఎస్‌ఎస్ పాత్రపై విచారణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్

# జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది

టీడీపీ మంత్రుల ధ్వజం
రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం
వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి
సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ
తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు
ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు



**అమరావతి**

శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. "రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి - మిగతా3లో

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

- విమాన టికెట్ బుక్ చేశాక 48 గంటల్లో ఫ్రీగా రద్దు లేదా మార్పు
- దేశీయ ప్రయాణానికి 7 రోజులు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు వర్తింపు
- విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో బుక్ చేసిన టికెట్లకే ఈ సదుపాయం
- పేరు తప్పుగా పడితే 24 గంటల్లోపు ఛార్జీల్లేకుండా సరిచేసుకునే అవకాశం




## ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి ఉంది!

- డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు పూర్తి బాధ్యత వహించడం తప్పనిసరి
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్
- ఆన్‌లైన్ కంటెంట్, చిన్నారుల భద్రతపై ప్లాట్‌ఫామ్‌లే బాధ్యులు
- డీప్‌ఫేక్, ఏఐ దుర్వినియోగంపై కఠిన నియంత్రణ అవసరం
- నమ్మకాన్ని కాపాడే విధంగా డిజిటల్ రంగంలో సంస్కరణలు



# నదుల అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి

-మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా టీడీపీ హయాంలోనే జరిగాయని ఇంకా పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చామని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశా, తానే పూర్తి చేస్తున్నానని స్పష్టం చేశారు. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారని గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు.

"పోలవరం అతిపెద్ద ప్రాజెక్టు ఎమ్మెల్యేలందరూ ఒకసారి చూసి రావాలి. పోలవరం వంటి పెద్ద ప్రాజెక్టు దేశంలో మరొకటి నిర్మించే అవకాశం లేదు. పుష్కరాల కంటే ముందు పోలవరాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. అన్ని రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయంటే ప్రభుత్వ దూరదృష్టి. ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందించేలా చర్యలు.'

కాళేశ్వరంకు మేం అభ్యంతరం చెప్పలేదు: పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని అందుకు మేం అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. ఆ ప్రాజెక్టు వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభమని చెప్పారు. పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులదని విమర్శించారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు 53 రోజులు పాటు జైల్లో పెట్టారని రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నానని సీఎం తెలిపారు.

కావేరిపై 2 రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశామని నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావని సీఎం చంద్రబాబు అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదని భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నానని వివరించారు. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లేనని అన్నారు. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పంతో ఉన్నామని అలానే రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

చట్ట సవరణ బిల్లులకు ఆమోదం: హరిత ఇంధన కంపెనీలకు అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చేందుకు వెసులుబాటు కల్పించే చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్థసారథి బలపరిచారు. కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకొచ్చే లక్ష్యంతో హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అనగాని తెలిపారు. రాష్ట్రంలో 10,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నట్లు వెల్లడించారు. తద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదం తెలిపింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లు ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాసులు బలపరిచారు. బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల విధులపై స్పష్టత లేదన్నారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047తో పని చేస్తోందని అందుకు తగ్గట్లుగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామన్నారు. ఈ క్రమంలోనే స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డులుగా పేర్లు మారుస్తూ చట్టసవరణ చేస్తున్నట్లు వివరించారు. స్వర్ణగ్రామ, స్వర్ణ వార్డుల సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణగ్రామాలు, స్వర్ణ వార్డుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడిగా నియమించినట్లు చెప్పారు.

### జీరో అవర్లో సమస్యలపై మాట్లాడిన నేతలు

అసెంబ్లీ జీరో అవర్లో మాట్లాడిన మాట్లాడిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను ప్రస్తావించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ పెరిగినందున ప్రస్తుత ఫ్లైఓవర్ సరిపోవటం లేదని రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని కోరారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా చీరాల ప్రాంతంలో రోడ్లకు గుంతలు పడ్డాయన్నారు. రూ.8.40 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపించామని త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ ఒంగోలు-కత్తిపూడు హైవే 1సిమెంట్ రోడ్డు కావటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. నో హెల్మెట్-నో ఫ్యూయల్ విధానం తెచ్చి హెల్మెట్ లేని వారికి పెట్రోల్ కొట్టకుండా చట్టం చేయాలన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో టీటీడీ భవనాలకు పన్ను చెల్లించటం లేదన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునిత మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువకు పిల్ల కాలువలు నిర్మించటం ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో రహదారులు చిన్నగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖలో కంపెనీలు ఏర్పాటు చేస్తున్నందున మెట్రో నిర్మాణం, ఫ్లైఓవర్లు రహదారుల విస్తరణ చేపట్టాలని కోరారు.

### ఫిష్షింగ్ హార్బర్ల నిర్మాణానికి చర్యలు:

మత్స్యకారులకు ఉపాధి పెంచే ఫిష్షింగ్ హార్బర్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి బీసీ జనార్థనరెడ్డి తెలిపారు. పిష్షింగ్ హార్బర్ల నిర్మాణంపై ఎమ్మెల్యేలు నడికుడిటి ఈశ్వరరావు, లోకం మాధవి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఎచ్చర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెం ఫిష్షింగ్ హార్బర్ పనులకు రూ.441 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. దీనికి సాస్కి నిధులు వినియోగిస్తామని చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో చింతపల్లి జెట్టీ నిర్మించేందుకు ప్రతిపాదనలున్నాయని ప్రస్తుతానికి అక్కడ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు.

రాయితీలు, ప్రోత్సాహకాలు అందించటం ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు అందిస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 751 ఎకరాలు ఎస్సీ, ఎస్టీలు ఏర్పాటు చేసే పరిశ్రమలకు కేటాయించామని డీపీఆర్ ప్రకారం రూ.1274 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. ఎస్సీ ఎస్టీలకు రూ.37 కోట్లు రిబేటు ఇచ్చామని ఎలాంటి పెనాల్టీ లేకుండా కాలపరిమితి పెంచామని తెలిపారు. రూ.100 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి 5000 ఎంఎస్ఎంఈలకు సహకరించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

### 15 రకాల రక్షణ ఫీచర్లతో పాస్ పుస్తకాలు

భూముల రీసర్వే ద్వారా రాజముద్రతో పాటు 15 రకాల రక్షణ ఫీచర్లతో పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూముల రీసర్వేపై ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. జగన్ ప్రచారయావ, భూమిని కాజేసే ఆలోచనలతో గతంలో భూసర్వేలో సమస్యలు వచ్చాయన్నారు. రాళ్ల పాతడానికి రూ.700 కోట్లు ఖర్చు చేసిన జగన్ రీసర్వేపై సరైన దృష్టి పెట్టలేదని ఆరోపించారు. కూటమి వచ్చాక రీసర్వేపై గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు పెట్టామని, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. రీసర్వే 2.0లో బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా రికార్డులను ట్యాంపరింగ్ కాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 7,926 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని 4,236 గ్రామాల్లో రీసర్వే జరుగుతోందని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో అనర్హులకు ఎక్కడైనా ఇంటి స్థలాలిస్తే వాటిని రద్దు చేస్తామని గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. అప్పట్లో కొన్నిచోట్ల పట్టాలు ఇచ్చి స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. వారిలో అర్హులను గుర్తించే ప్రక్రియ జరుగుతోందని పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు భూమి ఇస్తామని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో కేంద్రం నిబంధనలు మార్చిందని దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఇచ్చే నిధుల్లో తేడా జరిగిందన్నారు.

# ఏపీలో కొత్త సోలార్ పార్కు

**అనంతపురం :** ఏపీలో కొత్త సోలార్ పార్కు ఏర్పాటు కానుంది, శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో 200 మెగావాట్ల సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. యశస్వ పవర్ ఎల్ఎల్పీ ఈ సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయనుంది. పరిగి మండలం బీచుగానిపల్లితో పాటుగా ఆ సమీప గ్రామాలలో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో సోలార్ పార్క్ ఏర్పాటు కానుంది. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో 200 మెగావాట్ల సోలార్ పవర్ పార్కు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో యశస్వ పవర్ ఎల్ఎల్పీ ఈ సోలార్ పార్కును అభివృద్ధి చేయనుంది. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాల సాధన దిశగా ఈ సోలార్ పార్కు ఉపయోగపడనుంది. అలాగే పలువురికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. మరోవైపు యశస్వ పవర్ ఎల్ఎల్పీ సంస్థ.. క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని బీచిగానిపల్లి , ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సోలార్ పార్క్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు.మరోవైపు ఏటా 445 మిలియన్ యూనిట్ల క్లీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు ద్వారా 690 మందికి ప్రత్యక్షంగా. మరికొందరికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు చెప్తున్నారు. 1200 ఎకరాల విస్తీర్ణంలో ఈ సోలార్ పార్కు ఏర్పాటుకానుంది."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పునరుత్పాదక ఇంధన రంగంలో క్లీన్‌మాక్స్ సంస్థ పెట్టుబడిని స్వాగతిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్



క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అనుగుణంగా, పెద్ద ఎత్తున గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా రాష్ట్రాన్ని బలోపేతం చేస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన విడుదల అయ్యింది.మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరవు పరిస్థితులు ఎక్కువ. దీంతో ఈ ప్రాంతం నుంచి అటు కర్నాటక, ఇటు హైదరాబాద్ ప్రాంతాలకు జనం వలస పోతుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రోన్లు, ఏరోస్పేస్, సోలార్ పార్కులు ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు అటు కర్ణాటక రాజధాని బెంగళూరు, ఇటు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపుతున్నారు. జాతీయ రహదారి సౌకర్యం, సమీపంలోనే విమానాశ్రయాలు ఉండటంతో ఆసక్తి చూపుతున్నారు.

# విజయవాడవాసులకు పండగే.. కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు, 11 రూట్‌లలో పరుగులు

**విజయవాడ :** ఏపీకి కేంద్రం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది. విజయవాడకు కేటాయించిన మొత్తం 100 బస్సులు 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.

## జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా?" అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు. తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. "రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, గోరుకల్లు, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించిందని మంత్రులు ఆరోపించారు. "మీ దరిద్రపు పాలనలో, మీ అసమర్థ నాయకుడి చేతకానితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోయింది. ఆ నిజాన్ని కప్పిపుచ్చి ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు" అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో నిలిచిపోయిన పనులకు మమ్మల్ని బాధ్యులను చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు.

## పది విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

గతంలోకంటే పదిలో ఉత్తమ ఫలితాలు రాబట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తోందని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఎంతో దోహదం చేస్తుందంటున్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ఏప్రిల్? 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజులు ప్రణాళిక మెరుగైన ఫలితాలు సాధనకు ప్రయోజనకరంగా మారుతుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడతున్నారు. డిసెంబర్ 6 నుంచి నూరు శాతం పది ఫలితాల కోసం 100 రోజుల ప్రణాళిక పేరిట విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సంపూర్ణంగా సిద్ధమవ్వడానికి, పబ్లిక్ పరీక్షల కంటే 100 రోజుల ముందు (సాధారణంగా డిసెంబర్ నుంచి) ప్రభుత్వం అమలు చేసే ప్రత్యేక ప్రణాళికే ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్. దీని ముఖ్య ఉద్దేశం సిలబస్ పూర్తి చేయడం, రివిజన్, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచడం. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు ఒక సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా శిక్షణ ఇస్తే మెరుగైన ఫలితాలు సాధ్యపడతాయని ఉపాధ్యాయులు కూడా అభిప్రాయపడుతున్నారు.

### ప్రతి రోజూ పరీక్షలు నిర్వహిస్తూ...

వంద రోజుల పాఠ్య ప్రణాళికలో భాగంగా రోజుకు ఒక సబ్జెక్టులో షెడ్యూల్ ప్రకారం ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతిలోని పాఠ్యాంశాలను రివిజన్ చేసి, అదే సబ్జెక్టుకు సంబంధించి పరీక్ష నిర్వహిస్తున్నారు. దీంతో వారి ప్రగతిని గుర్తించి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజిస్తున్నారు. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని షైనింగ్ స్టార్లుగా గుర్తిస్తున్నారు. సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి సంవత్సరాంతం పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. "ప్రభుత్వం తీసుకువచ్చిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ మంచి ఫలితాలను ఇస్తోంది. ప్రతి సబ్జెక్టులో 7 డైలీ స్లిప్ టెస్టులు అయ్యాయి. యాక్షన్ ప్లాన్ వల్ల చదివిందే చదువుతూ, రివిజన్ చేయటం వల్ల అది మన మైండ్?లో గుర్తుండిపోతుంది. దీనివల్ల ప్రీ ఫైనల్?లో కూడా మంచి మార్కులు వచ్చాయి. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతిలోని పాఠ్యాంశాలను రివిజన్ చేసి, అదే సబ్జెక్టుకు సంబంధించి పరీక్ష నిర్వహిస్తున్నారు. దీనివల్ల మేం చేస్తున్న తప్పులను తెలుసుకుని తరువాత పరీక్షలో ఆ తప్పులు చేయకుండా జాగ్రత్త పడుతున్నాం." - విద్యార్థులు ప్రభుత్వం వంద రోజుల ప్రణాళిక అమలులోకి తేవడం పేద విద్యార్థులకు ప్రయోజనకరంగా మారుతోందని, నూరు శాతం ఫలితాలు సాధిస్తే వచ్చే ఏడాది ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు నమోదు పెరిగే అవకాశముంటుందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ఉచితంగా అందించే స్ఫూర్తి స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయ సంఘాలు అందించే మెటీరియల్‌ను విద్యార్థులు అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. "వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యార్థుల ప్రగతి బట్టి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజిస్తున్నాం. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని 100 శాతం మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతున్నాం. అలాగే సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. విద్యార్థులు ఈ సమయంలో రోజూ కనీసం 7 గంటలు నిద్రపోవాలి. అలాగే బయటి జంక్ ఫుడ్?లను తినరాదు. పదునుగా ఉన్న వస్తువులను వాడరాదు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎటువంటి పనులు అప్పగించరాదు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## సచివాలయం, హెచ్ఓడీ టవర్లలో శాఖలకు స్థలం

-మొదటిపేజీ తరువాయి

సీఎస్ ఆదేశాలు: మంత్రులు, విభాగాధిపతులు, కార్యదర్శులు, మిడిల్ లెవెల్ అధికారులు ఇలా వివిధ కేటగిరీల వారీగా కేటాయించే ప్రామాణిక స్థల విస్తీర్ణాన్ని ఆ సర్క్యులర్‌లో పొందుపరిచారు. ఆయా శాఖలు, విభాగాల్లో కేటగిరీల వారీగా వర్కింగ్ స్ట్రెంగ్త్ , శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వివరాలకు అనుగణంగా దేనికోసం ఎంత స్థలం కేటాయించాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేస్తుంది. శాంక్షన్డ్, వర్కింగ్ స్ట్రెంగ్త్ వివరాల్ని పట్టిక రూపంలో సాధారణ పరిపాలనశాఖకు ఈ మెయిల్ ద్వారా పంపించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

## 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందనే వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంత పెద్ద స్థాయిలో పెట్టుబడి వస్తే నిజంగా మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయా అనే ప్రశ్న తల్లిదండ్రులలో, యువతలో సహజంగానే వస్తోంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది.డేటా సెంటర్ అంటే పెద్ద మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్వహించడం కోసం ఏర్పాటు చేసే సాంకేతిక వసతి. ఎఐ ఆధారిత కేంద్రం అంటే మెషిన్ లెర్నింగ్ , క్లౌడ్ కంప్యూటింగ్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక సేవలను అందించే స్థలం. ఇలాంటి ప్రాజెక్టు వస్తే నిర్మాణ దశలోనే వేలాది మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తుంది. సివిల్ పనులు, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ రంగాల్లో స్థానికులకు పని దొరకవచ్చు.అయితే శాశ్వత ఉద్యోగాల విషయంలో వాస్తవ పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంటుంది. డేటా సెంటర్లలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా టెక్నికల్ నైపుణ్యాలు కలిగినవారే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, డేటా సైంటిస్టులు వంటి ప్రత్యేక శిక్షణ పొందినవారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కాబట్టి మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే సంబంధిత విద్య, నైపుణ్యాలు ఉండాలి. కేవలం ప్రాజెక్టు రావడం మాత్రమే సరిపోదు.ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇలాంటి భారీ పెట్టుబడులు నగర అభివృద్ధికి దోహదం చేస్తాయి. రోడ్లు, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. దీని వల్ల ఇతర ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నం వైపు ఆకర్షితమయ్యే అవకాశం ఉంది. ఐటీ ఎకోసిస్టమ్ ఏర్పడితే పరోక్షంగా మరిన్ని ఉద్యోగాలు సృష్టించబడతాయి. హోటళ్లు, రవాణా, రెంటల్ హౌసింగ్ వంటి రంగాలు కూడా లాభపడతాయి.అయితే ఈ ప్రాజెక్టు నిజంగా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎంతకాలంలో పూర్తి అవుతుంది, ఎంతమందికి ప్రత్యక్ష ఉద్యోగాలు ఇస్తుంది వంటి అంశాలు అధికారిక ప్రకటనలపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తాల పెట్టుబడులు ప్రకటించినా, అవి దశలవారీగా అమలు అవుతాయి.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

:ఏబీవీపీ



**గుంతకల్లు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి నారాయణ పాఠశాల వద్ద ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ పాల్గొని మాట్లాడుతూ విద్యా సంవత్స రం పూర్తి అవ్వకముందే ముందస్తుగానే కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ విద్యాసంస్థల్లో అక్రమంగా ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్నారు.ఇప్పుడే ప్రతి గ్రామాల కు వెళ్లి ముందస్తుగా అడ్మిష న్లు చేసుకుంటే జిల్లా విద్యా శాఖ అధికారులు దీనిపై స్పందించి ఇలాంటి స్కూల్స్ పై వెంటనే వీటిని చర్యలు తీసు కోకోకపోతే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమా లను నిర్వహిస్తామని తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి జయరాం, శశాంక్, ఉపాధ్యక్షులు రమేష్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నవీన్, అశోక్ తరుణ్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమం




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ షిరిడి సాయి హై స్కూల్లో కరస్పాండెంట్ వైఎన్ సాయి ప్రభాకర్ ప్రిన్సిపాల్ శ్రీమతి శోభ రాణి ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టీ అమీర్ భాష విచ్చేసి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలు ఫలితాలలో ఉన్నతశ్రేణిలో రాణించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సమాజంలో సంస్కారవంతమైన పౌరులుగా రాణించి బంగారు భవిష్యత్తుకు ఎదగాలని సూచించారు.ఉపాధ్య బృందం విద్యార్థి బృందం సరస్వతి పూజ నిర్వహించారు.విద్యార్థుల యొక్క సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## లక్షుంపల్లిలో ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్)




అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల పరిధిలోని లక్షుంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల వార్షికోత్సవంను ప్రధానోపాధ్యాయులు శేషాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని, నాణ్యమైన విద్యతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శేషాచలం మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి సాధించాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నల్లకన్ను గారికి సిపిఐ నివాళి

**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి 26 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** గురువారం బనగానపల్లె సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర పోరాట సమరయోధులు అయినటువంటి కామ్రేడ్ ఆర్. నల్ల కన్నుగారు నిన్నటి రోజున చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగినది 1925 వ సంవత్సరంలో పుట్టిన నల్ల కన్ను భారత దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సైన్యానికి ముచ్చమటలు పట్టించారని ఆ తరువాత మార్క్స ,లెనిన్ స్పూర్తితో కమ్యూనిస్టు పార్టీలో తనను విలీనం చేసుకొని వర్గ,కుల వివక్షకు వ్యతిరేకంగానూ, ప్రజా సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ఆర్ నల్లకన్ను ఈరోజు తన తుది శ్వాసను విడిచారని తమిళనాడు రాష్ట్ర ప్రజల గుండెల్లో గాంధీగా పేరుపొందిన నల్ల కన్ను లేరని నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని సిపిఐ నంద్యాల జిల్లా రంగనాయుడు తెలిపారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య సిపిఐ మండల కార్యదర్శి శివయ్య రైతు సంఘము జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు ఆాాాాచీవీ నాయకులు కోయలకొండ నాగరాజు ఆాxాఖీ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి నల్లకన్ను గారికి నివాళులు అర్పించారు

# సుంకం టెండర్ ను అడ్డుకున్న చిన్న వ్యాపారస్తులు




**గుంతకల్లు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని చిన్న వ్యాపారస్తుల కడుపుకొట్టే సుంకం టెండర్ రద్దు చేయాలని, మున్సిపాలిటీనే సుంకం గెజిట్ ప్రకారం వసూలు చేయాలని గురువారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో జరుగు తున్న సుంకం టెండర్ ను చిన్న వ్యాపారస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు,చిన్న వ్యాపార సంఘం కార్యదర్శి తిమ్మప్ప మాట్లా డుతూ గుంతకల్లు లో గంప,తోపుడు బండ్లు పెట్టుకొని చాలా మంది జీవనం కొనసాగుతున్నారు. అలాంటి వారిపై మున్సి పాలిటీ సుంకం టెండర్ పేరుతో అక్రమంగా 50 రూపా యల నుంచి 60 రు వసూలు చేస్తు న్నారు.ఎవరైతే డబ్బులు ఇవ్వక పోతే వారి మీద దాడు లు తెగబడుతు న్నారు.టెండర్ పాడిన వారు దీనికి స్వయంగా మున్సిపల్ కమిషనర్ అధికా రులే ప్రోత్సహిస్తున్నారు. గతం లో గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం మొట్టమొదటిసారి గుంతకల్లు కౌన్సిల్లోకి వచ్చిన సందర్భంగా చిరు వ్యాపారస్తు లకు కానుకగా ఇప్పటినుండి ఈ సుంకం ఎవరూ కట్టే పనిలే దు ఈ సుంకం టెండర్ రద్దు చేస్తున్నానని స్పష్టంగా కౌన్సి లింగ్లో తెలియడం జరిగింది. కానీ ఆయన మాటకు ఏమా త్రం విలువ లేదు ఎమ్మెల్యే వెంటనే మాట నిలబెట్టుకోవా లి. ఈ టెండర్ విధానాన్ని రద్దు చేయాలి మున్సిపాలిటీ నే సుంకం వసూలు చేసే విధంగా ఏర్పాటు చేయాలని కమిషనర్ ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెనికాయల రమంజి, జలీల్, బాషా,సోనా బాయి, లక్ష్మి, నాగరాజు, పీర, రాజు, రామంజీ ,ఈశ్వరయ్య, ఎస్.కె.ఎం భాష,వెంకీ, షకీరా, చిన్న, జాక్, సాయి తదితల చిన్న వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# పట్టణంలో పైప్ లైన్లు లీకేజీలు కాకుండా జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ నాన్ పిహెచ్ వర్కర్లకు సూచించిన ఇంజనీర్ ఇంతియాజ్



**గుంతకల్లు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలో పైప్ లైన్లు లీకేజీలు కాకుండా జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ నాన్ పిహెచ్ వర్కర్లకు మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ సూచించారు. గురువారం ఆయన గుంతకల్లు మున్సిపల్ నాన్ పిహెచ్ వర్కర్స్ మాస్టర్స్ ను పరిశీలించినారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ వారికి కొన్ని ముఖ్య సూచనలు జారీ చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేసి, పట్టణ పైప్ లైన్లో నందు లీకేజీ లు లేదా మురుగు నీరు కలవ డం వల్ల కలుషితం కాకుండా తనకి చేయాలని, అన్ని నిల్వ ట్యాంకులను వేసవికి ముందు శుభ్రపరచి మూతలు మరియు కవర్లు సరిగ్గా ఉన్నాయా లేవా అని పరిశీలించి,నీటి నమూనా సేకరణ పరీక్ష ఫలితాలు క్లోరినే షన్ మరియు తీసుకున్న దిద్దు బాటులను వార్డుల వారిగా రిజిస్టర్ నందు క్రమం తప్పకుం డా నమోదు చేసుకోనీ విభాగా ధిపతులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ మరియు టెలి కాన్ఫరెన్స్ లో తప్పకుండా సమర్పించాలని, వార్డు పారి శుద్ధ్యం పర్యావరణ కార్యదర్శి లు మరియు ప్రజా ఆరోగ్య సిబ్బందితో సమన్వయంతో ఏఎన్ఎం ల ద్వారా వార్డు వారీగా తనిఖీలు నిర్వహిం చలని, ఏదైనా అనుమానిత కాలుష్యం లేదా వ్యాధి సంభ వం గమనించినట్లయితే సమ స్యను వెంటనే సరిదిద్ద డానికి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్/ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు సమాచారం ఇవ్వాలి, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల యొక్క ఏదైనా వ్యాప్తి లేదా అనుమానిత సమూహాన్ని అత్యవసరంగా పరిగణించాలి మరియు ప్రధాన్యత ఆధారం గా అవసరమైన నివారణ చర్యలు తప్పక తీసుకోవాలి ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు డిఈ రవి ప్రకాష్ నాయుడు, డిఈ షబానా, హరికృష్ణ ఏఈ, కమ్యూనిటీ సెక్రటరీస్ మరియు నాన్ పీహెచ్ వర్కర్స్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల 'మహా' గర్జనను జయప్రదం చేయండి

### ఈ నెల 28న ఖమ్మంలో సహాయక సంఘం 25వ వార్షికోత్సవ సభ

### ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి,మంత్రులు పొంగులేటి,తుమ్మల

### ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యం

### పిలుపునిచ్చిన సంఘం నేతలు కాట సత్యం,ఆర్.వెంకట్,,టి.ఎన్.చారి







**ఎటపాక, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీ శనివారం జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25వ వార్షికోత్సవ వెండి పండుగ మహాసభను విజయవంతం చేయాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం, కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్లు (వెంకట్), జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.ఎన్. చారి మాట్లాడారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, గ్రామీణ వైద్యుల గుండెచప్పుడు బి.వి. రావు నేతృత్వంలో జరగబోయే ఈ సభ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి మిత్రులకు ఒక భారీ వేదిక కానుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి పగలు తేడా లేకుండా పేదలకు ప్రాథమిక చికిత్స అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న గ్రామీణ వైద్యుల వృత్తికి భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మనల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయే తప్ప, మన సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, గెలిచాక విస్మరించడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడానికి ఐక్యత ఒక్కటే మార్గమని వారు స్పష్టం చేశారు. "ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లు" గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో శిక్షణ పొందిన గ్రామీణ వైద్యులకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, శిక్షణ పొందని వారికి ప్రభుత్వం తక్షణమే శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ వేదికగా ఆర్.ఎం.పి, పి.ఎం.పిల భవిష్యత్తు ప్రణాళికను ప్రకటించనున్నట్లు తెలిపారు.

**తరలిరండి.. విజయవంతం చేయండి!** ఈ మహాసభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు రాష్ట్రస్థాయి నేతలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వెల్లడించారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు.

# పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన సైబర్ విభాగం & కంట్రోల్ రూం పోలీసులు







**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం జిల్లా రాప్తాడు మండల పరిధిలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులకు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణకు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత మరియు శక్తి యాప్ గురించి వివరించారు. సైబర్ క్రైమ్- అనర్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు ఆన్లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందు బాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు: డయల్ 100/112 (అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహ హింస 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930. మీకు దగ్గరలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు పైన తెలిపిన ఫోన్ నంబర్లను ఫోన్ చేసి తెలియ పంచాలని, చేసిన వెంటనే మా టీమ్ మిమ్మల్ని సంప్రదిస్తుందని తెలియజేశారు.



# ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు గారిని కలిసిన బనగానపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు





**కోవెలకుంట్ల (బనగానపల్లే )ప్రజా జ్యోతి పిబ్రవరి 26(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు గారిని బుధవారం బనగానపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మరియు గుర్రప్ప కొలిమిగుండ్ల మండలం నాయకులు పృథ్వి అవుకు మండల నాయకులు అజిత్ రెడ్డి, జనార్ధన్ యాదవ్, సంజామల మండల నాయకులు రాజు, భాను, బనగానపల్లె నాయకులు హాజీవలి, రాఘవేంద్ర తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం పరిస్థితుల పై చర్చించి నంద్యాల జిల్లా పర్యటన చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ నాగబాబు గారు మాట్లాడుతూ కష్టపడి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అందరికీ అవకాశాలు వస్తాయని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని గ్రామస్థాయిలో పర్యటించి స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సమస్య పరిష్కారాల కృషిలో ఇబ్బందులు ఎదురైనప్పుడు స్థానికంగా ఉన్న శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను కూటమి పార్టీల నేతలతో కలిసి సమిష్టిగా తిప్పికొట్టి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# ఒక రోజు ముందుగానే ఈ నెల 28న యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** జిల్లా లో ఒకరోజు ముందుగానే ఈనెల 28వ తేదీన యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలి పారు. మార్చి 1వ తేదీన ఆదివారం సెలవు రోజు కావడంతో ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీన పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం 7.00 గంటలకు గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛనుదారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయబడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని మరియు సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు మరియు అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మరియు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని మరియు వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి అనంతపురము జిల్లాలో 2,77,073 పింఛనుదారులకు రూ.123.99 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. పింఛనుదారులు ఈనెల 28వ తేదీన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పింఛను సొమ్ము పొందగలరని కోరారు. ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకుగాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. పింఛను పంపిణీ రెండు రోజులు అనగా 28.02.2026 తేదీ (శనివారము) మరియు 02.03.2026 తేదీ (సోమవారము) జరుగుతుందన్నారు. మొదటి రోజే పింఛనుదారులందరికి పింఛను పంపిణీ చేస్తారని, ఎవరైతే మొదటి రోజు పింఛను పొందలేదో వారు రెండవ రోజు సచివాలయము దగ్గరకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పింఛను పొందవచ్చునని తెలిపారు.

# రిపోర్టర్ కోటేశ్వరరావుకు మాతృవియోగం







**పలువురు నాయకులు అధికారులు పరామర్శ**

**తాళ్లపూడి, ఫిబ్రవరి 26 ,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం లో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఉదయ అక్షరం రిపోర్టర్ గంటా శ్రీరామ కోటేశ్వరరావు కు మాతృ యోగం జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోటేశ్వరావు తల్లి శుక్రవారం తుది శ్వాస విడిచారు. మరణ వార్త తెలుసుకున్న నియోజకవర్గంలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు అధికారులు కోటేశ్వరావు నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆయన తల్లి గంటా రాజేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు , కొమ్మిరెడ్డి పరశురామారావు,వంబోలు పోసిబాబు, తోట రామకృష్ణ, గూడా విజయరాజు, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, యాళ్ళ బాబురావు, కంకిపాటి బాబురావు, యెల్లిన శ్రీనివాస్, పుప్పాల సత్యనారాయణ, ఐతం మణికంఠ, జన్నిపల్లి మణి, సత్తిబాబు, కవల నాగేశ్వరరావు, నరాలశెట్టి బొండియ్య, గండి రాంబాబు,పిట్టా శ్రీనివాస్, లింగంపల్లి సుధీర్ కుమార్,ప్రసాద్, చెవ్వూరి రాము, నామా ప్రకాశం, కైగాల శ్రీనివాస్, అంబటి కృష్ణ, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, ఉప్పులూరి రమేష్, మద్దుకూరి శంకర్, కొసన శివ, రాజ్ కుమార్,గణేష్, పప్పుప్పల నాని, వల్లభశెట్టి శ్రీను, విత్తం నాని, బరిగంటి శ్రీను , దాకే రాజు, సత్తిబాబు ,సంఘటి రాము తదితరులు ఉన్నారు

# సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- దద్దాల**



**కనిగిరి ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 7 వార్డు కొత్తూరు పార్టీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వార్డుకు సంబందించిన పలు విషయాలు ఆయనతో చర్చించారు. అనంతరం అందరి ఏకాభిప్రాయం మేరకు 7 వార్డు అధ్యక్షుడు గా భూమిరెడ్డి రామచంద్రారెడ్డిని దద్దాల నారాయణ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వార్డులో అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వార్డు కౌన్సిల్లర్ తమ్మనేని సుజాత,అచ్చాల శ్రీనివాసుల రెడ్డి,కన్నేటి సుబ్బారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,తమ్మనేని రమణారెడ్డి,తమ్మనేని కొండారెడ్డి,కోడూరి పెద్దిరెడ్డి,పైడాల మోహన్ రెడ్డి,దేవిరెడ్డి నారాయణరెడ్డి,భూమిరెడ్డి వెంకటేశ్వర్లు,తమ్మనేని కృష్ణారెడ్డి,తమ్మనేని వీరారెడ్డి,అచ్చాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతన్నారు ఇంతన్నారు సైలెంటైయ్యారు




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 26 :** మండలంలోని ఇసుక ర్యాంపులు అనుమతులు పేరుతో అక్రమంగా సాగుతున్నాయి.మొన్నటి వరకు దాచారం ర్యాంపులో వర్క్ ఆర్డర్ పేరుతో వర్క్ చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా రాత్రి పూట అక్రమ ఇసుక రవాణా జరిగింది.ఇక్కడ నుంచి అక్రమంగా తెలంగాణ కు వెళ్లిన లారీలను అక్కడ పోలీసులు పట్టుకున్నారు.ఈ లోగ నదిలో వాటర్ ఎక్కువ రావడంతో అదే ముఠా ఇబ్రహీంపేట వైపు మళ్లారు. ఇక్కడ కూడా ఇదే రీతి.దాచారం నుంచి వెళ్లిన లారీని వెళ్లినట్టే పట్టించిన కొందరు వ్యక్తులు ఇప్పుడు సైలెంటైయ్యారు.పాలకు నీళ్లు తోడైనట్టు ఇక్కడ స్పందించక పోవటం పట్ల కలిసి పోయారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.మనం అంతా ఒక్కటే,బయటికి వేరే అనేలా లోలోపల చీకటి ఒప్పందాలతో ఉన్నట్టు తెలుస్తోంది.తెలంగాణకు పోనివ్వం అని శపదం చేసిన వాళ్ళు మోనంగా ఉండటంతో ఎవరి వాటా ఎంతెంత అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.ఆంధ్రా నుంచి వెళ్లిన లారీల సమాచారం కోసం కొందరిని పావుగా వాడుకొని,కొందరి విలేకరులను కూడా తన ఇమేజ్ పెంచుకోవటం కోసం వాడుకొని వదిలేసి నట్టు సమాచారం.ఇలాంటి అవమానకర సంఘటనలు అనేకం ఉన్నా బయటికి చెప్పుకోలేక కొందరు ఉన్నట్టు సమాచారం.

# చేనేతలను మోసం చేసిన చంద్రబాబు హామీలు అమలు చేయక నేతన్నలకు దగా

**: వీరా మల్లికార్జునుడు.**



**పోడూరు, ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు పాలకొల్లు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు చేశారు.వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి చేనేతలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చి అండగా నిలిచారని, ఆ దిశలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతన్నకు నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేల సహాయం, 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి చేనేతలను ఆదుకున్నారని తెలిపారు. అయితే చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఏడాదికి రూ.25 వేల సహాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించి నేతన్నలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలనే నిలిపివేసి చేనేత కుటుంబాలను ఆర్థికంగా కుదేలు చేశారని విమర్శించారు.చేనేతలకు సబ్సిడీ నూలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది పచ్చి అబద్ధమని, చేనేతలు అధికంగా ఉన్న పాలకొల్లులోనే చేనేత పార్క్, ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు వెంటనే అమలు చేయకపోతే చేనేత కార్మికులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# రి-సర్వే అవగాహన సమావేశం

**-- తామరపల్లి సచివాలయం**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 26 ::** రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో రి సర్వే అవగాహనా సమావేశనికి హాజరైన సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తామరపల్లి గ్రామంలో త్వరలో రి సర్వే ప్రారంభం అవ్వుతుందని మీరు అందరు కూడా తల్లితండ్రులు భూములు పంచుకుంటే వారందరు కూడా మీ మీ సరిహద్దులో శుభ్రం ఉంచేలా చూసుకోవాలని అప్పుడు సర్వేలు సులువుగా అవ్వుతుందని రైతులందరు కూడా మీ మీ పత్రాలను జీరాక్స్ అన్ని దగ్గర ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు కూడా ఈ రి సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఆర్ వో సత్యనారాయణ,ఇంచార్జి పంచాయతి కార్యదర్శి కామరాజు,పిసా ఉప అధ్యక్షులు నర్సారెడ్డి,కుంజం అబ్బులు,వికా గోపి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ మీటింగ్

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =26 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** నేడుఅనగా 27,2,2026న,బోదనం బాలనాగన్న గురువారం విలేఖరూలతో మాల్టాడుతు సాయంత్రం4 గంటలకు కలెక్టర్ కార్యాలయం లో గల జూస్త్రతీం, జరుగుతుందని అంన్నారూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గన్యా గారి అధ్యక్షతన జరుగుతుందని నంద్యాల జిల్లాస.జ.ఎ.ష. విజిలెన్స్ అండ్ మనటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు నాతోటిస.జ.ఎ.ష. సభ్యులు పాల్గొనాలని భోధనం. బాల నాగన్న పిలుపునిచ్చారు

# ఆదర్శ పాఠశాల లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్.



**రుద్రవరం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లో భాగంగా అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దివాకర్ , హబీబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పంజాబీ భాష, తెలుగు భాషలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా విద్యార్థులకు వివరణ ఇచ్చారు. భాషల మధ్య ఉన్న సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, స్కూల్ చైర్మన్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ, 7వ, 8వ, 9వ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ఆసక్తితో విని, ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, భాషా వైవిధ్యంపై అవగాహన మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## ఒక రోజు ముందుగానే ఈ నెల 28న యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

**: 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ........**



**చాగలమర్రి,ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలో ఒకరోజు ముందుగానే ఈనెల 28వ తేదీన యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జెట్టి నాగరాజు మాట్లాడుతూ మార్చి 1వ తేదీన ఆదివారం సెలవు రోజు కావడంతో ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీన పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం 7.00 గంటలకు గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛనుదారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయబడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని మరియు సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు మరియు అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులు మరియు ధీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని మరియు వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉందన్నారు. పింఛనుదారులు ఈనెల 28వ తేదీన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పింఛను సొమ్ము పొందగలరని కోరారు. ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకుగాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదన్నారు.

## పశువులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**.... ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.**



**రుద్రవరం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** నల్లమల అడవి ప్రాంతాల ఉన్న గ్రామాల ప్రజలు తమ పశువులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాలతో చలమ రేంజ్ ఆఫీసర్ ఉదయ దీప్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి మనోరంజన్ ప్రతాప్ సిబ్బంది కలిసి గ్రామాలలో పశువైద్య పరీక్షలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యత సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడవుల పెంపకం వల్ల మంచి ఆక్సిజన్ లభించి మానవ ఆయుర్దాయం పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న పశువులు మేతకై అటవీ ప్రాంతాలలో సంచరించి అక్కడ తిరగడం వల్ల వీటికి ఏదైనా జబ్బులు ఉంటే అడవి జంతువులకు కూడా సోకే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు తమకు సంబంధించిన పశువులన్నింటికీ తగు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఏ వైద్య శిబిరంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామారావు,సిబ్బంది పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**ఎంవీఐ రవికుమార్**




**పామూరు ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి పి రవికుమార్ అన్నారు. గురువారం పామూరు లో టాక్స్ కట్టని ఒక స్కూల్ బస్సు, రెండు టిప్పర్లకు రూ. 1.55 లక్షలు జరిమానా విధించారు. స్కూల్ బస్సులు కనీసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ చెల్లించకపోవడం శోచనీయమన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రవాణా వాహనాలు విధిగా ట్యాక్స్ చెల్లించాలనీ, లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.రోడ్డు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు: కమిషనర్ లక్ష్మీదేవి

**మామాజీ కిరాణా షాప్ కు 2 వేలు జరిమానా**



**గుంతకల్లు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అధికారులు ప్రత్యేక రైడ్లు చేపట్టారు. గురువారం జరిగిన తనిఖీలో ప్లాస్టిక్ వినియోగం పట్ల కమిషనర్ సీరియస్ గా స్పందించి పట్టణంలో షాపులలో తనిఖీలు చేపట్టగా మామాజీ కిరాణా షాప్ నందు పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని యజమా నికి రూ :2 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇదేవిధంగా మరో మారు అతిక్రమించి అమ్మకాలు చేసిన యెడల +ూ. మీూ. చీూ. 80, తేదీ. 29-11-2022 ను అనుసరించి దుకాణ దారుని ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడమే కాక వారిపై ప్రాసిక్యూషన్ కేసులు ఫైల్ చేయబడినని తెలియజేయడ మైనది. ప్రజలు కూడాను ప్లాస్టిక్ ను స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్ రవి , శనిటరీ సెక్రటరీ పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ జకాత్ కిట్లను అందజేసిన జమాల్ ఖాన్..



**చింతూరు ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం పేద ముస్లిం కుటుంబాలకు జకాత్ కిట్లను అందజేశారు. 10 కేజీల బియ్యం, 1 కేజీ పంచదార, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ గోధుమపిండి, 1 లీటర్ మంచి నూనె, సేమియా 1 కేజీ, కారం100 గ్రాములు, పసుపు 100 గ్రాములు, ఉప్పు1. కేజీ మొత్తం తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ధనం కలిగిన ప్రతి ఒక్కరు విధిగా తమ సంపద నుండి నూటికి రెండు రూపాయల 50 పైసలు తీసి పేదలకు జకాత్ రూపేనా అందజేయాలన్నారు. తాను సంపాదించిన సంపద ధర్మబద్ధంగా ఉండాలంటే జకాతును తప్పనిసరిగా సంపద కలిగిన ప్రతి ఒక్కరూ పాటించాలని అల్లా కురాన్ లో ఆదేశించడం జరిగిందన్నారు. రోజా ఉపవాసాలు విధిగా ప్రతి ఒక్కరూ పాటించాలని పేదల ఆకలి దప్పులు తెలిసే విధంగా ఉపవాసాలు మనిషికి జ్ఞానాన్ని ప్రసాదిస్తాయన్నారు.ఈకార్యక్ర మంలో సీనియర్ తెలుగు దేశం నాయకులు మహమ్మద్ జహంగీర్, మల్లెల్లి వెంక టేశ్వరరావు, మాజీ సర్పంచ్ సోడె శ్రీనివాసరావు, మస్జిద్ ఇమామ్ అబ్దుల్ వహీద్, వహీదుల్లా ఖాన్, బాబు భాయ్, అఖిల్, ఎస్ కే రియాజ్, అజీజ్, సత్యనారాయణ, నటరాజ్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ నల్ల కన్ను మృతికి నివాళి-సిపిఐ



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమితి ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ మాజీ చైర్మన్ కామ్రేడ్ ఆర్ నల్ల కన్ను గారికి ఎమ్మిగనూరు పట్టణ సమితి సిపిఐ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించడం జరిగినది అమరహే నల్ల కన్ను జోహార్ నల్ల కన్ను అంటూ నినాదాలు చేస్తూ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునేప్ప పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ మాట్లాడుతూ వారు తమిళనాడు రాష్ట్రంలో 26/12/1926 నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది అదే రోజు కామ్రేడ్ ఆర్.నల్ల కన్నా గారు కూడా జన్మించడం జరిగినది మొదట స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారు అనంతరం మార్క్సిజానికి ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీ లో చేరి నాటి నుండి తమిళనాడు రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు పాత్ర పోషించి ఆ రాష్ట్రంలోని రైతుల, వ్యవసాయ కూలీల కోసం ఉద్యోగుల కోసం అనేక విరోచితమై నటు వంటి పోరాటాలు నిర్వహించి ఎలాంటి తప్పు చేయనటు వంటి కేసులో 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చిన తర్వాత కూడా కమ్యూనిస్టు పార్టీ జెండా వదలకుండా పని చేసిన నిజాయితీపరుడు నిరాడంబర జీవితాన్ని గడుపుతూ వ్యక్తి నల్ల కన్ను అని నిరాడంబర జీవితం గడిపినటువంటి వ్యక్తికి తమిళనాడు ప్రజలు రెండవ గాంధీగా తెలుసుకునే వారు అలాంటి వ్యక్తికి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి స్టాలిన్ గారు తమిళనాట అవార్డును ప్రకటించి అక ్షరాల 10 లక్షల రూపాయలు ఆయనకు రివార్డు అందించగా 10 లక్షలకు మరియ 5000 కలిపి 10 లక్షల 5 వేల రూపా యలు తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ కి నల్ల కన్నా అందజేయడం జరిగినది. ఇంత నిజాయితీపరుడు ఈ తరంలో ఉండడం చాలా అరుదని నల్ల కన్ను మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్,విరూపాక్ష,సిపిఐ నాయకులు మద్దిలేటి , రాజీవ్, తిమ్మగురుడు, మాలిక్ , విజెంద్ర, సమీహుల్ , నరసింహులు, మల్లికార్జున గౌడ్, నాగరాజు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ప్రొద్దుటూరుకు నిరాశ...!

**అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు శూన్యం - ఇర్ఫాన్ భాష**




**ఫిబ్రవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఈరోజు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది ఈ సమావేశంలో బడ్జెట్ గురించి ప్రొద్దుటూరు నియోజకవర్గం కేటాయింపుల గురించి పత్రికాముఖంగా విశ్లేషించడం జరిగింది. ప్రొద్దుటూరుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు లేవు. రద్దు చేసిన నూతన మంచినీటి పైప్‌లైన్ ప్రాజెక్ట్‌ను పునఃప్రారంభించాలి. ప్రొద్దుటూరు ఛానల్--1, ఛానల్--2తో పాటు ఇతర కాలువల అభివృద్ధి అత్యవసరం. మెడికల్ కాలేజీ రాకపోవడం నిర్లక్ష్యం ఫలితం-పులివెందులకు తరలింపు! యువత ఉపాధి కోసం పరిశ్రమలు స్థాపించాలి. కడప జిల్లా ప్రొద్దుటూరుకు ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి పనుల కోసం ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం బాధాకరమని కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. కేవలం యునాని వైద్య కళాశాలకు మాత్రమే పరిమిత కేటాయింపులు జరిగాయని తెలిపారు. మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, ప్రధాన కాలువల ఆధునీకరణ, పూడికతీత వంటి కీలక పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు ఛానల్--1, ఛానల్--2తో పాటు మడూరు, దొరసానిపల్లె, కొత్తపల్లె కాలువల అభివృద్ధి అత్యవసరమని అన్నారు. మార్కెట్ అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో అయినా ప్రొద్దుటూరుకు తగిన నిధులు లభిస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు.అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమల స్థాపనపై కూడా బడ్జెట్‌లో స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల సమస్యలు మాత్రం మారడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి వార్డులో మంచినీటి సమస్యలు కొనసాగుతున్నాయని, ముందుగా పాత పైప్‌లైన్‌ల పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 350 పడకల ఆసుపత్రి ఉన్న ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీ రాకపోవడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్లక్ష్యం వలననే జరిగిందని ఆరోపించారు. రాచమల్లు సమక్షంలోనే ఆ మెడికల్ కాలేజీని వారి సొంత నియోజకవర్గమైన పులివెందులకు తరలించారని విమర్శిం చారు. ప్రస్తుత ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అసెంబ్లీలో పట్టణ సమస్యలపై గళం వినిపించి ప్రొద్దుటూరుకు తగిన నిధులు సాధించాలని కోరారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కన బెట్టి ప్రజల ప్రాథమిక అవసరాలు, యువత ఉపాధి అవకా శాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు.

# నేటి నుండి “జనసేన ఉద్యమి” సభ్యత్వ నమోదు ఉత్సవాలు




**శిరివెళ్ళ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** పార్టీ సభ్యత్వం వల్ల ప్రత్యేక గుర్తింపు గౌరవం ప్రాధాన్యత పార్టీ బాధ్యతలు నాయకత్వ బాధ్యతలు లభిస్తాయి అని తేజ అన్నారు.

**జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు:**

- పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం
- పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత
- పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి. సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు
- నాయకత్వ ట్రైనింగ్, నాయకులుగా ఎదిగే అవకాశాలు
- 5 లక్షల ప్రమాద బీమా ద్వారా మీ కుటుంబానికి భరోసా

ఇప్పుడే మీ స్థానిక జనసేన సాధక్ ను సంప్రదించి జనసేన కుటుంబంలో చేరండి, సరికొత్త రాజకీయ వ్యవస్థలో భాగస్వాములు కండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు తేజ పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ రామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట ఉత్సవం

కనులపండవగా ఘనంగా గ్రామోత్సవం, పూజలు

జగన్నాధపురం పురవీధుల్లో ఊరేగింపు..

దర్శించుకున్న భక్తులు





**పోడూరు, ( ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి– 26 :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు గురువారం పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండితులచే ఉదయం విఘ్నేశ్వరపూజ, పంచగవ్యమార్జనం, వాస్తుపూజ, వాస్తు హోమం, పర్యజ్ఞేకరణ, లక్షోద్ధారణ, వేదపారాయణ, మూల మంత్ర జపం, శాంతి పఠనం, నీరాజన మంత్రపుష్పం, మరియు తీర్థప్రసాద వితరణ, సాయంత్రం బింబశుద్ధి. జలాధివాసం, జలాధి వాసంగ హోమం, మూల మంత్ర హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, పునఃపూజ, నృత్యవాద్యములు, నీరాజన మంత్రపుష్పం, దర్బార్సేవ, తీర్థ ప్రసాద వితరణ, శాంతి పఠనం పూజాధి కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనంసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా శంభో శంకర అంటూ జేజేలు బాణసం చాలతో గ్రామోత్సవం నిర్వహించిన అడుగడుగునా భక్తులు స్వామి, అమ్మవార్లను పసుపు నీళ్లతో కొబ్బరికాయలు సమర్పించుకుని దర్శించుకున్నారు. ఈ ఊరేగింపు ఆలయం నుండి ప్రారంభమై కవిటం మీదుగా జగన్నాధపురం పురవీధుల్లో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర గొడుగుపాటి ముత్యాలమ్మ దిద్దే ముత్యాలరావు అని గొంది శ్రీనివాసరావు పూజ్యం జగన్నాధ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఒమ్మంగి గ్రామంలో మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్: బి ఎస్ వి ప్రసాద్ :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో లిఉప్పాడ సత్యనారాయణ ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సత్యనారాయణ గారి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఒ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో లిమాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దపాటి అమ్మాజీ ఒమ్మంగి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంట గంగబాబు ,తోలేటి శేఖర్ గంట లచ్చుబాబు (బుజ్జి ) ,సుంకర తమ్మారావు ,గంట చిట్టిబాబు ,సుంకర రాంబాబు ,నార్లంక వెంకన్నబాబు ,చెవల వెంకన్న ,బాలరాజు ,గంట పండు ముమ్మిడి అశోక్ ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి అండర్-17 చెస్ టోర్నమెంట్లో సత్తా చాటిన విద్యార్థి



**హోళగుంద, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి న్యూస్** – స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఎస్ ఎ ఎ పి) ఆధ్వర్యంలో తిరుపతిలోని బాలాజీ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్–17 చెస్ టోర్నమెంట్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి మంత్రసాని సూర్య ప్రకాష్ సత్తా చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్ తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు 6 మ్యాచ్ లలో 3 మ్యాచ్ లలో విజయం సాధించాడని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ విద్యార్థిని అభినందించి,సర్టిఫికేట్ ప్రధానం చేశాడు. చెస్ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థి మంత్రసాని సూర్య ప్రకాష్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు,గ్రామస్తులు

# జిల్లా కోర్టు నిర్మాణంపై వేగవంతమైన చర్యలు

ప్రభుత్వ భూముల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కేంద్రంలో ఆధునిక సదుపాయాలతో జిల్లా కోర్టు భవన సముదాయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఈ క్రమంలో అవసరమైన ప్రభుత్వ భూముల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ గురువారం ప్రత్యక్షంగా స్థల పరిశీలన నిర్వహించారు.జిల్లా కేంద్ర పరిధిలోని ఎస్టేట్ ప్రాంతంతో పాటు జమ్మలపాలెం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. కోర్టు సముదాయం నిర్మాణానికి అనువైన విస్తీర్ణం, రవాణా సౌకర్యాలు, ప్రజలకు సులభంగా చేరుకునే విధానం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఏర్పాటుకు అనుగుణంగా సమగ్ర న్యాయవిధాన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆధునిక కోర్టు సముదాయం నిర్మాణం ద్వారా న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అవసరమైన స్థలాన్ని ఖరారు చేసి, తదుపరి ప్రతిపాదనలు త్వరితగతిన ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, మండల సర్వేయర్, విఆర్ఓ, ఏఆర్ఐలు పాల్గొన్నారు. అధికారులు స్థలానికి సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు కలెక్టర్కు వివరిస్తూ అవసరమైన సూచనలు అందించారు.జిల్లా కోర్టు భవన సముదాయం నిర్మాణం పూర్తయిన తరువాత న్యాయ సేవల విస్తరణకు తోడ్పడటంతో పాటు జిల్లా పరిపాలనకు మరింత బలం చేకూరనుంది.

# పోరుమామిళ్లలో 'సులభ్ కాంప్లెక్స్'లు నిర్మించాలి

: సీపీఎం డిమాండ్..



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణ పరిధిలో ప్రజల సౌకర్యార్థం తక్షణమే సులభ్ కాంప్లెక్స్లు (బహిరంగ మరుగుదొడ్లు) ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల కార్యదర్శి యన్. భైరవ ప్రసాద్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భైరవ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సమస్యలను వివరించారు:జనాభా పెరుగుదల పోరుమామిళ్ల, రంగసముద్రం ప్రాంతాల్లో జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ, దానికి తగ్గట్టుగా కనీస సౌకర్యాలు లేవు.ఇబ్బందులు మరుగుదొడ్ల కొరత కారణంగా ముఖ్యంగా మహిళలు, చిన్న వ్యాపారులు, రోజువారీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అవసరమైన ప్రాంతాలు కమ్మవారిపల్లె నుంచి మలకత్తవ వరకు ఉన్న ప్రధాన మార్గాల్లో ప్రయాణికులు, పాదచారుల సౌకర్యం కోసం వెంటనే సులభ్ కాంప్లెక్స్లు నిర్మించాలని కోరారు.ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎద్దుల బండి గిరిక పోటీలను ప్రారంభించిన: భాస్కర్ల చంద్రశేఖర్, కాసిం వలి



**నందవరం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలో మాచాపురం గ్రామంలో శ్రీమాతా కోటేశ్వరమ్మ దేవర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాసిం వలి ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఎద్దుల బండి గిరికే (పరుగు) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మండల కన్వీనర్ కాసిం వలి మాజీ జడ్పిటిసి పుష్పవతి, పూలచింత బండే గురువు స్వామి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూ పక్కల ఉన్న మండలాలు వివిధ గ్రామాలు పోటీలో పాల్గొన్నారు.తెలుగువారి సంప్రదాయమైన ఎద్దుల బండి పోటీలు కేవలం వినోదం మాత్రమే కాదు, మన రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనం. యువతకు మన క్రీడలపై అవగాహన పెంచేందుకే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడేసాబ్ వలి, డీలర్ రెమాన్ భాష సత్తిరెడ్డి, నది కైరవాడి వీరేష్, రామకృష్ణ రెడ్డి,మిట్ట సోమల గూడూర్ వీరేష్, పరశు రాముడు, టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదిక కార్యక్రమంలో సమస్యలపైదరఖాస్తుల స్వీకరణ.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 26. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శివేరి దోన్ను దొర ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల ప్రజలు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు.కార్యకర్తలు.నాయకులు గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్య లు. సమస్యలు పరిష్కారం కోరుతూ ఇన్చార్జి దొరకు దరఖాస్తులు అందించారు. రహదారి. మంచినీటి భూ సమస్యలపై ఆర్జీలు అందాయని సమస్యల రూపంలో వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులకు.ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని దోన్నుదొర తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రతి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. ఉపాధ్యక్షుడు భీమరాజు. మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. మండల క్లస్టర్ ఇంచార్జి బాబి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిబాబు. మండల యూత్ అధ్యక్షుడు శ్యామ్. ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మట్టం శ్యామ్. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు రంజిత్.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వడ్ల షేక్ హుస్సేన్ భాషా మృతి

అపన్న హస్తం కింద ?25000/- అందించిన కంపరాజు రాజేష్ గౌడ్



**శిరివెళ్ళ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని నల్లమల అడవి సమీప గ్రామం అయినటువంటి మహదేవపురంలో వడ్ల షేక్ హుస్సేన్ భాష (40) అను వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్యంతో జీవన్మరణ మరణ పోరాటం చేసి నేడు తుది శ్వాస వదిలినట్లు కుటుంబ సభ్యులు విల పించారు. నిరుపేద కుటుంబం చిన్న వయసులోనే మృతి చెందడం పోషించాల్సిన కుటుంబ యజమాని తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా మహదేవపురం గ్రామానికి చెందిన యువ నాయకుడు కంప రాజు రాజేష్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించారు. మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను రాజేష్ గౌడ్ ఓదార్చారు.అంతిమ సంస్కారానికి ఇతర ఖర్చులకు గాను కంపరాజు రాజేష్ గౌడ్ 25 వేల రూపాయలు అందజేసి పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న సాటి కుటుంబ సభ్యులు మరియు మృతి చెందిన వడ్ల షేక్ హుస్సేన్ భాష పట్ల మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ సందర్భంగా మహదేవపురం గ్రామస్తులు మరియు బాధిత కుటుంబ సభ్యులు కంపరాజు రాజేష్ గౌడ్ యొక్క మానవత్వానికి దాతృత్వానికి మంచి తనానికి మారుపేరుగా నిలుస్తూ ఆపద సమయంలో అండగా నిలబడడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉల్లాస్ అక్షరాంధ్ర వాల్పోస్టర్ ఆవిష్కరణ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఉల్లాస్ – – అక్షరాంధ్ర" కార్యక్రమం లో భాగంగా మునిసిపల్ ఆఫీస్ నందు అక్షరాంధ్ర వాలంటీర్ల తో సమావేశం ఏర్పాటు చేసి బద్వేల్ పట్టణంలో 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అందించడంతో పాటు 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉల్లాస్ -- అక్షరాంధ్ర పోస్టర్ను ఆవిష్కరించారు. చదవడం, వ్రాయడం తెలియని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక విద్య అందించడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.అక్షరాస్యతపై అవగాహన పెంపొందించే క్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి బద్వేల్ ను పూర్తి అక్షరాస్యత పట్టణంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ హరినాథ్,సీఎంఎం కళ్యాణ్ బాబు, సీవోలు, ఆర్పీలు మరియు అక్షరాంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు మరో ఉద్యమానికి సిద్ధం కండి...

సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి పి. హనుమంతు



**ఆలూరు/హోళగుంద, ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి న్యూస్** – అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు మరో పోరాటలకు సిద్ధం కావాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె పి. నారాయణ స్వామి పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు 4వ రోజు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.అంగన్వాడీలు చాలి చాలని వేతనాలతో కుటుంబ భారంతో అప్పుల పాలు అవుతున్న కార్పొరేట్ ప్రభుత్వాలకు కార్మికుల బాధలు కనిపించవున్నారు.మర్చి 2న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం లో అంగన్వాడీలు పాల్గొని తమ సత్తా ఏంటో చూపించాలని తెలిపారు. కార్యక్రమానికి సిపిఎం నాయకులు పి. హనుమంతు, క్రిష్ణ, పరమేష్ గౌడ్,ఆటో శీను, సద్దాం మద్దతు తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.



**ఫిబ్రవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం మైదుకూరు రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద జరిగే రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. చిత్రంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

-గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్


సర్వైకల్ క్యాన్సర్ నివారణకు కేంద్రం భారీ చర్య



**కనిగిరి ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా మహిళలను సర్వైకల్ క్యాన్సర్ బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ తెలిపారు.మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో భాగంగా 14 ఏళ్లు పైబడిన బాలికలకు ప్రత్యేక హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పి వి ) టీకాను అందించనున్నట్లు తెలిపారు.హెచ్ పి వి వైరస్ కారణంగా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ఈ టీకా ద్వారా ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నిర్ణయ అమలులోకి వచ్చిన తరువాత అర్హత కలిగిన తమ కుమార్తెలు తప్పనిసరిగా టీకా పొందేలా తల్లిదండ్రులు, సంరక్షకులు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవగాహన పెంపొందించి, ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా ఈ టీకాను పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మరియు డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి రైతు 11 అంకెల యూనిక్ ఐడి నెంబరు నమోదు చేసుకోండి

– మండల వ్యవసాయ అధికారి




చాగలమర్రి మండలంలోని రైతులందరు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పొలం కలిగిన ప్రతీ రైతు 11 అంకెల యూనిక్ ఐడి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ యూనిక్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే పి.ఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం ఉన్నది. కనుక రైతులు తమ పొలం ఉన్న రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి ఫిబ్రవరి 28 తేదీ లోపు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. 11 అంకెల యూనిక్ ఐడి నమోదు కొరకు అవసరమైన పత్రాలు : ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ ఇప్పటివరకు మండలంనందు 6992 మంది రైతులు 11 అంకెల యూనిక్ ఐడినీ నమోదు చేసుకున్నారు. ఫిబ్రవరి 28 తేదీ లోపు నమోదు చేసుకొనకపోతే పథకాల లబ్ధి ఆగిపోవచ్చు. కనుక రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.

## సర్కార్ మాస్టర్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం.

--సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మకు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి రమణయ్యపేట నివాసి సర్కార్ మాస్టారు కుటుంబానికి ప్రముఖ పారిశ్రామికవేత్త,గొప్ప ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.సర్కార్ మాస్టారు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న సుధాకర్ శ్రీ వినాయక వర్మ ఆయన స్నేహితుడు పెంటకోట సాయి ద్వారా సర్కార్ మాస్టర్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు నగదును అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మకు సర్కారు మాస్టారు కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోళ్ళ బాబి, టెంట్ హౌస్ నాని, ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం అధినేత జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమాల అమలుపై సమీక్ష ఇషితా చంద్ర

మండలంలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వ అధికారి

**హోళగుంద, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి న్యూస్:–** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆస్పిరేషనల్ బ్లాక్ లుగా జిల్లాలోని వెనుకబడిన మండలాలైన హోళగుంద, మద్దికేర, చిప్పగిరి మండలాలను అభివృద్ధిపరిచేందుకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే గురువారం కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారి శ్రీమతి ఇషితా చంద్ర మండలంలో పర్యటించారు. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పశువైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సంపూర్ణ అభియాన్ 2.0కు సంబంధించిన రికార్డులు,కేపీఐ సూచికలను సమగ్రంగా సమీక్షించారు. పాఠశాలల్లో పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలపై బాలికలతో ఆమె చర్చించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు ఎదురవుతున్న సవాళ్లపై ఆమె వివరాలు తెలుసుకున్నారు. అయితే మండల అధికారులు ఈసారైనా జిల్లాలో అత్యంత వెనకబడిన మండలమైన హోళగుంద మండలానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సమకూర్చే విషయంలో మండల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, కేంద్ర ప్రభుత్వ మార్గనిర్దేశాల అనుగుణంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి విజయ లలిత, మండల విద్యాధికారిణి సుధారాణి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ శిబారాణి, ఇంజనీర్లు రామలీల, గోపీ నాథ్ వర్మ, వైద్యాధికారులు బిందు మాధవి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా విజిబుల్

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా విస్తృత 'విజిబుల్ పోలీసింగ్' -- ప్రజల భద్రతకు భరోసా.

**ఫిబ్రవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా మరియు నిరంతరంగా అమలు చేస్తున్నారు. దీని ద్వారా నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. నేర నియంత్రణపై కఠినమైన చర్యలు, జిల్లావ్యాప్తంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నారు. నేరాలకు తావులేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు, గస్తీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన:** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసులు సూచిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డులు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరి స్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కార్య క్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు స మాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత! రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలి. మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

– అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

– 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

– గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడమే ధ్యేయం

– ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక గ్రామ సచివాలయం ఆవరణంలో ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీష్ ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం అన్నపూర్ణ మెడికల్ అధినేత ,ప్రవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ నారాయణ లక్ష్మణ రావు , శ్రీకాకుళం అరసవిల్లి లయన్స్ డైరెక్టర్ ,జె.సి. ఐ ఐ.పి.సి ఎల్. ఓ.ఎం అడ్వైజర్ ,డి. హెచ్.ఆర్.పి ఉమెన్ సెల్ ప్రెసిడెంట్ మణిశర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జెమ్స్ హాస్పిటల్ కు చెందిన నిపుణులైన వైద్యులు డాక్టర్ బి సాయి తేజ ( కార్డియాలజిస్ట్ ) , డాక్టర్ బాను ప్రకాష్ ( ఎం.ఎస్ జనరల్ సర్జన్ ) , డాక్టర్ ఎల్ హరిత ( ఎం.ఎస్ ,ఓ.బి.జి ) ,కె పావని ( ఆప్తమాలజిస్ట్ ) తమ సేవలను అందజేసి , ప్రజలు తగు సూచనలు ,సలహాలు అందజేశారు. సుమారు 300 మందికి ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ,వివిధ రకాల పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ముందస్తు పరీక్షలు చేయడం ద్వారా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి విజయలక్ష్మీ మాట్లాడుతూ ఆడపిల్ల సేవా సొసైటీ ద్వారా ఆడపిల్లలకు విద్యను అందించేందుకు సహకారం అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పలు కార్యక్రమాలు చేపట్ట డంతో పాటు గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మడ్డి లావణ్య సామాజిక సేవా స్ఫూర్తిని కొనియాడారు. ఇటువంటి కార్య క్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ, టిడిపి మండల.ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, కాలేపు శ్రీనివాస రావు , ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు,రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ , అనకాపల్లి శివ కుమార్ ,ఎం సింహాచలం , ఎం రాజు , జి వాసుదేవ రావు , ఐ చంద్రశేఖర్ ,జెమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్షరాంధ్ర అమలులో వేగం పెంచాలి

: కలెక్టర్

65,158 వయోజనులకు అక్షరాభ్యాసం లక్ష్యం

**బాపట్ల ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో వయోజనుల్లో అక్షరాస్యత, డిజిటల్ అవగాహన పెంపుకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. అక్షరాంధ్ర కార్యక్రమాల అమలుపై అనుబంధ శాఖలతో హైబ్రిడ్ విధానంలో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 65,158 మంది వయోజనులకు అక్షరాభ్యాసం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. మొదటి దశలో శిక్షణ పొందిన వారికి మార్చి 15న తుది పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వాలంటీర్లు, ఉపాధ్యాయులు సమన్వ యంతో పనిచేసి వయోజనుల హాజరు శాతం పెంచాలని ఆదేశించారు.సమావేశంలో డీఆండీఏ పీడీ బి.సింగయ్య, వయోజన విద్యాధికారి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల సబ్‌డివిజన్‌లో కార్డెన్ సెర్చ్



**బాపట్ల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో శాంతిభద్రతలు మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలో గురువారం తెల్లవారుజాము విస్తృత స్థాయిలో పోలీసుల కార్డెన్ సెర్చ్ నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, ఇన్‌చార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ పర్యవేక్షణలో ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోగా, 4 లీటర్ల నాటు సారా పట్టుబడింది.బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కాలనీలో తనిఖీలు నిర్వహించి, పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రూరల్ సీఐ కె. శ్రీనివాసరావు నేతృత్వంలో మహాత్మాజీపురం గ్రామంలో తనిఖీలు చేపట్టి, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మత్తు పదార్థాల వినియోగంపై అనుమానంతో బాయ్స్ హాస్టల్‌లో కూడా పరిశీలనలు జరిపారు.వేదుళ్లపల్లి పరిధిలోని స్టూవర్టుపురంలో ఎస్సై పి. భాగ్యరాజు తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా, ఒక మహిళ ఇంట్లో 4 లీటర్ల నాటు సారా లభ్యమైంది. సంబంధిత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.చందోలు ఎస్సై ఎం. వెంకట శివకుమార్ 3 మోటార్ సైకిళ్లను, కర్లపాలెం ఎస్సై ఎస్. రవీంద్ర 5 వాహనాలను, పర్చూరు ఎస్సై పి. గోపి 12 వాహనాలను, యద్దనపూడి ఎస్సై డి. రత్నకుమారి 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల ఇళ్ల వద్ద కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల అరికట్టడం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా తమ వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగించేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# కర్లపాలెంలో జనసేన సభ్యత్వ ఉత్సవాలు ప్రారంభం




**బాపట్ల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో కర్లపాలెంలో సభ్యత్వ నమోదు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు కొనసాగనుంది.కర్లపాలెం హైలాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ శిబిరాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే, బాపట్ల జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించారు. కార్యక్రమానికి బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత, మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బాపట్ల జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో జనసైనికులు చురుకుగా పాల్గొని లక్ష్యాలను సాధించాలని కోరారు. విన్న కోట సురేష్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామ గ్రామాన ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబాన్ని జనసేనతో అనుసంధానిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల రూరల్ మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల జడ్పిటిసి అభ్యర్థి ఆకుల వెంకటనారాయణ, పులుగునాగు బూసిరెడ్డి, నల్లమోతు వారి పాలెం నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, సాయన రాంబాబు, చింతాయపాలెం నాయకులు పెదమల్లు గంగరాజు, తోట శివరామకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి ఆంజినేష్, పసుపులేటి మహేష్, కంచరపల్లి నరేంద్ర, కూచిపూడి దయా సింగ్, విజయరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు. జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కొన్ని దేవాలయాల్లో కోగంటి సత్యం ప్రత్యేక పూజలు...!!

దేవాలయాల్లో పలు నిర్మాణాలకు ఆర్థిక చేయుత..!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజల మనిషి కోగంటి సత్యం గురువారం పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో నెలకొని ఉన్న శ్రీ కోదండరాముని దేవాలయం, అష్టలక్ష్మి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల పూజారి మంత్ర ఉచ్చరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ధర్మకర్త ఈ సందర్భంగా దేవాలయంలో గోపురం నిర్వహించవలసి ఉందని అలాగే కొన్ని సమస్యల గురించి కోగంటి సత్యముకు వివరించారు. వెంటనే కోగంటి సత్యం దేవాలయంలో గోపురం నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఆర్థిక చేయూత అందించారు. అనంతరం అదే రోజు జి.కొండూరు మండల పరిధిలోని కొత్త కవులూరు గ్రామంలో నేలకోని ఉన్న శ్రీ కాళికామాత అమ్మవారి దేవాలయమును కోగంటి సత్యం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బో్రా కోటేశ్వరరావు ఆయన సతీమణి సుకన్య కుమారి దేవాలయం కు ప్రహరీ గోడ లేదని అలాగే పూజారికి ఒక ఇల్లు నిర్మించవలసి ఉందని పలు సమస్యల గురించి కోగంటి సత్యం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కోగంటి సత్యం దేవాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఒక లక్ష రూపాయలు ఆర్థిక చేయూతను దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణ నిమిత్తం ప్రకటించారు. ఈ సందర్భంగా నే కొత్త కవులూరు గ్రామంలోని నెలకొని ఉన్న శ్రీ గణపతి దేవాలయమును కోగంటి సత్యం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మంత్ర ఉచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోగంటి సత్యం మహిళా భక్తులు, గ్రామ ప్రజలతో, రైతులతో ముచ్చటించారు.పలు సమస్యల గురించి కోగంటి సత్యం దృష్టికి గ్రామ ప్రజలు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పినపాక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గరికపాటి జైపాల్, వై.శ్రీనివాసరావు దేవాలయ చైర్మన్లు బో్రా కోటేశ్వరరావు ఆయన సతీమణి సుకన్యకుమారి అలాగే గణపతి దేవాలయం చైర్మన్ పొందుగల కృష్ణారావు, ఆలూరు బాబురావు, గరిమెళ్ళ నాగరాజు, గరిమెళ్ళ బాలకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు గరిమెళ్ళ గాంధీ,బో్ర వెంకటేశ్వరరావు,గరిమెళ్ళ రాజా తదితరులతో పాటు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయ పదవులు అక్కర్లేదు...!!

కోగంటి సత్యం లాగా... సేవా గుణం కలిగి ఉండే చాలు..!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** నేటి సమాజంలో ఎంతో మంది రాజకీయ రంగాన్ని అడ్డం పెట్టుకోని రాజకీయాలు చేస్తూ ఉంటారు. కొందరు నాయకులు నీతి...నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తూ తన సంపాదించిన దానిలో కొంత భాగం ప్రజలకు... దేవాలయాలకు... పేదలకు ఖర్చు పెడుతూ,నిజమైన ప్రజల మనిషిగా ప్రజల గుండెల్లో కొందరు నాయకులు నిలుస్తారు. మరికొందరు నాయకులు అవినీతితో సంపాదించిన సంపాదను దాచుకొని ప్రజలకు ఖర్చు పెట్టకుండా, ప్రజలకు తాను ఎంతో సేవ చేస్తున్నట్లు గొప్పలు చెబుతూ... ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు కొందరు నాయకులు. మరికొందరు నాయకులు రాజకీయాల్లో ఎలాంటి పదవులు లేకపోయినా, స్వసక్తితో వ్యాపారం ద్వారా పలు పరిశ్రమలు నెలకొల్పి అనేక మందికి జీవన ఉపాధి కల్పిస్తూ... కార్మికులకు, కష్టజీవులకు అండదండగా తాను ఉన్నానని చెప్పి అంచలంచులుగా పారిశ్రామికవేత్తగా ఎదిగిన గర్వం లేకుండా కులాలు, మతాలు చూడకుండా ప్రజలకు దేవాలయాలకు,తన వంతు సేవలు అందిస్తూ అందరివాడుగా ఎదిగిన నాయకుడు కోగంటి సత్యం అనడంలో అతియో శక్తి కాదు. ప్రజలకు సేవ చేయాలంటే ఏ రాజకీయ పదవులు అక్కర్లేదు మంచి మనసు... సేవా గుణం కలిగి ఉంటే చాలు అని తెలిసిన వ్యక్తి కోగంటి సత్యమని ప్రజలు కోగంటి సత్యంను కీర్తిస్తూ ఉంటారు.కోగంటి సత్యం రాజకీయాలకు రావాలంటే ఏనాడో వచ్చేవారు. రాజకీయం పై ఆయనకు మక్కువ లేదు. కోగంటి సత్యం మొదట నుండి కమ్యూనిస్టు వాది, వామపక్ష భావాజాలం కలిగిన మనిషి. ప్రజలకు ఏదో సేవ చేయాలనే తలంపు కోగంటి సత్యం కు ఉంది. అందుకే కోగంటి సత్యం పారిశ్రామిక వ్యక్తిగా, కార్మికుల నేతగా, కష్టజీవులు కు పెన్నిధిగా, ప్రజల గుండెల్లో నిలిచారని చెప్పవచ్చు. ఇప్పుడు రాజకీయ పదవులు లేనప్పటికీ యువతి ... యువకులు వివాహ ఖర్చుల నిమిత్తం, పేద విద్యార్థులకు చదువులు నిమిత్తం, పలు దేవాలయ నిర్మాణాల నిమిత్తం, అలాగే దేవాలయ మరమ్మత్తుల నిమిత్తం, పేదలు చనిపోతే వారి ఖర్మకాండాల నిమిత్తం,అలాగే పలు చర్చి...ప్రార్థన మందిరాల నిర్మాణ నిమిత్తం ఇలా అనేక రకాలుగా ఎలాంటి స్వార్థం లేకుండా కోట్లాది రూపాయల కోగంటి సత్యం ఖర్చు పెట్టారని బహిరంగా నే ప్రజలు చెబుతుండటం విశేషం. .!!చేసిన మేలు- ఇచ్చిన దానం ప్రచారం చేసుకోవడానికి కోగంటి సత్యం ఇష్టపడడు. నిత్యం ప్రజల శ్రేయస్సు కోరుకునే ప్రజల మనిషి కోగంటి సత్యం రానున్న కాలంలో రాజకీయంగా రాణించాలని ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకుందాం...!!

# ఫుడ్ రవాణా ట్రక్కులను పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్!



**ఫిబ్రవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైఎస్ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా ఆవిష్కృతమై, దేశానికే స్ఫూర్తిగా నిలిచిన "సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్" వ్యవస్థలో తయారైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పాఠశాలలకు చేర్చేందుకు, అధునాతన మానిటరింగ్ సాంకేతికతతో ప్రత్యేకంగా రూపొందించిన "ఫుడ్ రవాణా ట్రక్కులను" బుధవారం రాత్రి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన తయారీ సంస్థ "జుఖూజు=" కంపెనీ ప్రతినిధులు ఫుడ్ ట్రక్ నిర్వహణపై డెమో ప్రదర్శించి, వాహనంలోని ప్రత్యేకతలను జిల్లా కలెక్టర్ కి వివరించారు.

# చలివేంద్రం ఏర్పాటు





**హోళగుంద, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి ఎస్ ఎస్ వి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ సంవత్సరాల నుంచి వేసవి కాలంలో ఆలూరు – బళ్ళారి – ఆదోని పట్టణాలకు అనేక మంది విద్యార్థులు, ప్రయాణికులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తూ ఉంటారని, ప్రతి సంవత్సరం వేసవికాలంలో 100రోజులు పాటు చలివేంద్రం ద్వారా త్రాగునీటిని అందిస్తున్నామన్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో రవి,వీరేష్ సన్నీలింగప్ప,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..



**హోళగుంద, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసి, రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాక కర్ణాటక, తెలంగాణ,మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా నిర్వాహకుడు షాపిర్ ఖాన్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం భక్తులకు దుర్గా నిర్వాహకుడు షాపూర్ ఖాన్ ఆధ్వర్యంలో సహరి, ఇఫ్తారు విందులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలపై వినతి పత్రం

గుమ్మ.చెరుకుబిడ్డ గ్రామాల రహదారి పరిశీలనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేసిన అనంతగిరి మండల వై.సి.పి పార్టీ ఉపాధ్యక్షుడు పాడి కృష్ణమూర్తి.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 26. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పరిధి గుమ్మ. చెరుకుబిడ్డ గ్రామాలకు ప్రభుత్వం విడుదల చేసిన 11. కోట్ల 50. లక్షలు రూపాయల నిధులతో రహదారు పనులు జరుగుతున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శుక్రవారం నాడు ఆకస్మికంగా పనులు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గుమ్మ గ్రామాన్ని సందర్శించిన సమయంలో అనంతగిరి మండల వైసిపి పార్టీ ఉపాధ్యక్షుడు పాడి కృష్ణమూర్తి కలెక్టర్ ను కలిసి గుమ్మ గ్రామ పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా మంచినీటి సమస్య. అంగనవాడి భవనం. అదేవిధంగా సచివాలయం భవనం లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ దరఖాస్తు రూపంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి నాయకుడు పాడి కృష్ణమూర్తి వెంట పార్టీ శ్రేణులు జాగరపు శ్రీనుపీసా కమిటీ అధ్యక్షుడు. పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ బిడ్డ దేముడు. బిడ్డ సన్యాసిరావు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ గా పాలెం మహేష్ బాబు ఎన్నిక



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** ఏపీ జేఏసీ జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కడప జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ గా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం కడప నగరంలోని ఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా జేఏసీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా జేఏసీ చైర్మన్ గా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, సెక్రటరీ జనరల్ గా పాలెం మహేష్ బాబు లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో వైఫల్యం చెందిందని, హామీల అమలు సాధనకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి చేస్తుందని తెలిపారు. ఐక్య పోరాటాల ద్వారానే ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు లబ్ధి చేకూరే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. యుటిఎఫ్ గా సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతున్నామని, ప్రస్తుతం 110 సంఘాలు కలిసిన జేఏసీతో కలవడం అందులో సెక్రటరీ జనరల్ గా కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంఘాలను సమన్వయం చేసుకొని, సమస్యల సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# మండల సచివాలయ సిబ్బంది పనితీరుపై అరకు ఇంచార్జ్ దొర ఆగ్రహం.

తీరు మార్చుకోకపోతే తీవ్రమైన పరిణామాలుఉంటాయని హెచ్చరిక. అనంతగిరి



**మండలం. ఫిబ్రవరి 26. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.:** విధి నిర్వహణ.సమస్యల పరిష్కారంలో అశ్రద్ధ .వైసిపి పాలనలో ఉన్నారని ఆరోపణ. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండల సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం అశ్రద్ధ సమస్యల ఫిర్యాదులను స్వీకరించకపోవడం ఇంకావైసిపి పాలనలో మునిగి తేలుతున్నారని ప్రజా వేదిక సాక్షిగా మండల కూటమి నాయకులు. వివిధ గ్రామాల ప్రజలు శుక్రవారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో అరకునియోజకవర్గం ఇంచార్జ్ దొరకు సచివాలయాల సిబ్బందిపై ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులకు స్పందించిన ఇంచార్జ్ సచివాలయాల సిబ్బంది వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నట్లు భ్రమలో పనిచేస్తున్నట్లు ఫిర్యాదుల రూపంలో తెలుస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో ఉన్న సంగతి మరిచిపోయినట్లు ఉన్నారని గ్రామాలలో నెలకొన్న సమస్యలపై స్థానిక మండల నాయకులు ఫిర్యాదులు చేస్తుంటే ఫిర్యాదులనుబుట్ట దాఖలు చేస్తున్నట్లు సమాచారం ఉందని సచివాలయాల సిబ్బంది వారి వారి విధులు సక్రమంగా నిర్వహించకపోతే ప్రభుత్వం పరంగా కఠిన చర్యలు ఉంటాయని దొర హెచ్చరించారు. అదేవిధంగా మండల అధికారులు కూడా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ అభివృద్ధి పనులు కుట్టు పరుస్తున్నట్లు సమాచారం ఉందని ఇప్పటికైనా అనంతగిరి మండల ప్రభుత్వ ఉద్యోగులు తీరు మార్చుకోకపోతే మరో విధంగా ఉంటాయని సూచించారు.

# ఆస్తి పన్ను బకాయిలపై ఇంజనీరింగ్ కాలేజీకి నోటీసులు



**బాపట్ల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం పరిధిలోని వెస్ట్ బాపట్ల గ్రామపంచాయతీకి చెందిన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ (బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ) చెల్లించవలసిన ఆస్తి పన్ను బకాయిలు రూ.3.25 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ అంశంపై సంస్థ హైకోర్టును ఆశ్రయించడంతో కేసు ప్రస్తుతం న్యాయపరమైన విచారణలో ఉంది.పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్షలో అధిక బకాయిల జాబితాలో ఈ కాలేజీ పేరు ఉండటంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఆ మేరకు జిల్లా పంచాయతీ అధికారి కే.ఎల్. ప్రభాకర్ వెస్ట్ బాపట్ల గ్రామపంచాయతీని సందర్శించి కేసు వివరాలను సమీక్షించారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం హైకోర్టులో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ సిద్ధం చేయాలని సూచనలు ఇచ్చారు. సంబంధిత అసెస్‌మెంట్ రికార్డులు, డిమాండ్ నోటీసులు సేకరించి ప్రభుత్వ న్యాయవాదితో సమన్వయం కొనసాగుతోంది. కేసు విచారణను మార్చి 10, 2026కు వాయిదా వేసినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ఆదాయాన్ని పరిరక్షించేందుకు చట్టబద్ధ చర్యలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. బాబురావు, డిప్యూటీ ఎంపీడీవో జి. రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి నేత్ర రక్షణగా సన్‌గ్లాసులు పంపిణీ




**గుంటూరు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు నగర ట్రాఫిక్ సిబ్బంది కంటి సంరక్షణను దృష్టిలో ఉంచుకుని డాక్టర్. అగర్వాల్, ఐ, హాస్పిటల్ , గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్పీ వసూల్ జిందాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ విభాగానికి చెందిన సిబ్బందికి 150 రక్షణ సన్‌గ్లాసులను పంపిణీ చేశారు.ఎండ, దూళి, కాలుష్యం మధ్య ఎక్కువసేపు విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులకు కంటి సమస్యలు తలెత్తే అవకాశముందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తగా ఈ రక్షణ కళ్లద్దాలను అందించినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా భద్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి ఇలాంటి ఆరోగ్య పరిరక్షణ చర్యలు ఎంతో అవసరమని అన్నారు. రోజురోజుకీ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ కష్టతరమవుతోందని, అయినప్పటికీ సిబ్బంది కర్తవ్యనిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నారని అభినందించారు.ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక సదుపాయాలతో సమగ్ర నేత్ర వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు వివిధ ఆరోగ్య పథకాల ద్వారా చికిత్సలు అందుబాటులో ఉ న్నాయని వివరించారు. భవిష్యత్తులో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.రెటినా నిపుణురాలు డా. కల్పనా రెడ్డి మాట్లాడుతూ, అల్ట్రావయలెట్ కిరణాలు, దూళి మరియు అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో డ్రై ఐ, అలర్జీ సమస్యలు, కంజంక్టివైటిస్ వంటి సమస్యలు రావచ్చని హెచ్చరించారు. యువి రక్షణ కళ్లద్దాలు వినియోగించడం, తగినంత నీరు తీసుకోవడం, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నిర్వాహక సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలని అరికడదాం మంచి సమాజాన్ని నిర్మిద్దాం





– బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు ను అరికడదాం మంచి సమాజాన్ని నిర్మిద్దామని బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ,ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి పేర్కొన్నారు.డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల నందు డివైఎఫ్ఐ పట్టణకమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ లు, డాక్టర్ సుమన్ కోట మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి యువత వెళ్లవద్దని మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని తెలిపారు. విద్యార్థులు యువకులు , మత్తు పదార్థాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశానికి వెన్నుముక యువత నే అన్నారు. మత్తుకు అలవాటై చెడు వ్యసనాలకు అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడుతూ జైలు పాలు అవుతున్నారని అన్నారు. దీనివలన కుటుంబాలకు భారమై దూరం అవుతున్నారన్నారు. మంచి సమాజ నిర్మాణానికి అందరం కలసి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. డివైయఫ్ఐ చేస్తున్న మంచి కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు,డివైయఫ్ఐ పట్టణ అధ్యక్షుడుమస్తాన్ షరీఫ్,వ్ డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్,రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ముడమాల ఓబుల్ రెడ్డి,ఉప్పులూరు బాల గురయ్య,బద్వేల్ పట్టణ నాయకులు సుధాకర్ సురేష్ ప్రిన్సిపాల్ వినోద్ కుమార్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ పోటీల్లో ములగలంపల్లి విద్యార్థుల జోరు..

ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్ అభినందనీయులు..
కథా రచనలో సిరంశెట్టి ఐశ్వర్య
వ్యాసరచనలో చంద్రజస్విత





**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** మాతృభాషపై మక్కువ, సృజనాత్మకత ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతాలు సృష్టించగలరని ములగలంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు నిరూపించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లి మండల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో ములగలంపల్లి పాఠశాలకు చెందిన సిరంశెట్టి ఐశ్వర్య, మొడియం చంద్రజస్వితలు సత్తా చాటి జిల్లా స్థాయి మరియు మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.మండల విద్యాశాఖాధికారి మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మండలంలోని 15 నుండి 20 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల్లో తీవ్ర పోటీ నెలకొంది.

**తెలుగు కథా రచన:** 7వ తరగతి విద్యార్థిని సిరంశెట్టి ఐశ్వర్య తన కథా రచనతో అందరినీ మంత్రముగ్ధులను చేసి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

**వ్యాసరచన పోటీ:** ఇదే పాఠశాలకు చెందిన మొడియం చంద్రజస్విత వ్యాసరచన పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించింది.

**కూటమి ప్రభుత్వ విద్యా సంస్కరణల స్ఫూర్తి:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా చేపట్టిన విద్యా సంస్కరణలు క్షేత్రస్థాయిలో ఫలితాలను ఇస్తున్నాయి. తెలుగు భాషా వికాసానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల అభినందనలు:** మండల స్థాయి ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్ విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇలా జిల్లా స్థాయికి ఎంపికవ్వడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఎంఈఓ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లా స్థాయిలోనూ విజయం సాధించినందుకు ఆకాంక్షించారు.

**ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు:** ఐశ్వర్య తల్లి సిరంశెట్టి శ్రీలలిత మరియు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ బిడ్డలలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అందుతున్న మెరుగైన విద్యా సౌకర్యాలే విద్యార్థుల విజయానికి పునాది అని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# పోలవరం ముంపు సమస్యలపై ఏలూరు ఎంపీ పుట్టా, మహేష్ ని కలిసిన వేలేరుపాడు మండల ప్రెసిడెంట్ అమరవరపు, అశోక్

45 వ కాంటూరు లో ఉన్న గ్రామాలను, తిరిగి 41 వ కాంటూరు లో కలపాలని వినతి
సానుకూలంగా స్పందించిన ఎంపీ



**వేలేరుపాడు : 26 ఫిబ్రవరి వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** గురువారం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ని వేలేరుపాడు మండల సమస్యలపై మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ముఖ్యంగా మండలంలో ముంపు లేని ప్రాంతాలలో సిసి రోడ్లు నిర్మించాలని, వేసవిలో మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను 45 కాంటూర్ లో ఉన్న గ్రామాలను 41 కాంటూర్లో కలపాలని, నాన్ లోకల్ గా పరిగణించబడిన వారందరికీ ప్యాకేజీ వర్తింపజేయాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం గ్రామాలను ఖాళీ చేసే నాటికే అందజేయాలని, మిగులు భూములకు కూడా పరిహారం అందచేయాలని, అదేవిధంగా పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టి రైతులకు నీరు అందించి న్యాయం చేయాలనీ కోరారన్నారు, ఈ కార్యక్రమం లో కార్యకర్తలు మొదలైన వారు ఉన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన




**ముత్తుకూరు ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి )** కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఆదాని చీఫ్ ఎగ్జిక్యూటివ్ జగదీష్ పటేల్ మార్గదర్శకంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గురువారం గ్రామస్తులకు అదాని ఫౌండేషన్ బృందం పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆదాని ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్, రాజేష్ రంజన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, అలాగే రోడ్లు, వీధులు ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి పనికిరాని చెత్త మరియు వస్తువులను ఒకే చోట నిల్వ చేయాలి అనే విషయాలు పై గ్రామస్తులకు వివరించారు, స్థానిక టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ, పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ క్యాడర్ లో జోష్ నింపేందుకు

# వరుస పర్యటనలలో కేటీఆర్




**హైదరాబాద్ :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు బీఆర్ఎస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డింది. కానీ గెలుపు ముగింట బోల్తాపడింది. కేవలం 17 మున్సిపాలిటీలకు మాత్రమే పరిమితం అయింది. 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా ఒక్క కార్పొరేషన్ ను గులాబీ పార్టీ దక్కించుకోలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో ఏం జరిగింది అనే దానిపై గులాబీ అధిష్టానం ఆరా తీస్తోంది. దీంతో ఫలితాల నుంచి తేరుకుని క్యాడర్ లో ఉత్సాహం నింపేందుకు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుస పర్యటనలు చేస్తున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికల కంటే ముందే ఇంఛార్జిలను నియమించినప్పటికీ మాజీ, తాజా ఎమ్మెల్యేలే టిక్కెట్ల విషయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే లపై వ్యతిరేకతతోనే పార్టీ ఓడిపోయిందని చర్చజరుగుతుంది. ఏడు 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. కానీ ఏ ఒక్క కార్పొరేషన్ లోనూ విజయం సాధించ లేకపోయింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒక మహబూబ్ నగర్ కార్పొరేషన్ లోనే 15 డివిజన్లలో విజయం సాధించింది. కొత్తగూడెంలో 60 డివిజన్లలో 8 స్థానాల్లో, కరీంనగర్ లో 66 డివిజన్లు ఉంటే 9 డివిజన్లలో బిఆర్ఎస్ గెలిచింది.

రాష్ట్రంలోని 4 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాతా తెరవలేదు. కోస్గి,మక్తల్, ధర్మపురి, భైంసా మున్సిపాలిటీల్లో ఒక స్థానంలోను విజయం సాధించలేదు. ధర్మపురిలో 15 వార్డులు, కోస్గిలో 16 వార్డులు ఉండగా అన్నింటిలోనూ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. 13 మున్సిపాలిటీల్లో గులాబీ పార్టీ సింగిల్ డిజిట్ కు పరిమితం అయింది. ఇక ఎల్లారెడ్డి, యాదగిరిగుట్ట, వడ్డేపల్లితో పాటు సుల్తానాబాద్, పెద్దపల్లి, నందికొండ, మంథని, మధిర, కొడంగల్, హాలియా, చొప్పదండి, భూత్పూర్, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో ఒక్కోవార్డులోనే బీఆర్ఎస్ విజయం సాధించింది. పార్టీ బలంగా ఉందని అంటున్న అర్బన్ ప్రాంతాల్లోను గులాబీ పార్టీ ఓడిపోవడంతో నేతలు, క్యాడర్ మధ్య సమన్వయ లోపం మరోసారి బయటపడింది. .మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీడ్ పెంచారు. వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు.ఆదిలాబాద్ జిల్లా జైలు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించారు. ఆ తర్వాత కుమ్మెర మల్లన్న ఘటనలో బాధిత కుటుంబాన్ని నాగర్ కర్నూల్ వెళ్లి ఓదార్చారు.ఖమ్మం నగరంలో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారి ఇళ్లను కూల్చివేయడంతో నిరాశ్రయులను ఇతర బిఆర్ఎస్ నేతలతో కలిసి గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో ఉండాలని కేటీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రభావం క్యాడర్ పై పడకుండా కేటీఆర్ వరుస పర్యటనలు క్యాడర్ లో ఎలాంటి జోష్ నింపుతుందో చూడాలి.

## విజయవాడలో ఉత్సాహంగా లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్




**క్రీడాకారులను ఉత్సాహపరిచిన శాప్ (సాప్ ) ప్రతినిధులు( పోలవరం ప్రతినిధి / ప్రజాజ్యోతి) :** విజయవాడనగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా జరుగుతున్న 'లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది. ప్రజాప్రతినిధుల కోసం నిర్వహిస్తున్న ఈ క్రీడల పోటీల్లో రెండో రోజు ఆటవిడుపు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ప్రముఖుల సందడి**

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (సాప్ ) చైర్మన్ రవి నాయుడు హాజరై, పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పేరుపేరునా అభినందిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అలాగే శాప్ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని క్రీడాకారులకు తన శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు డైరెక్టర్లు కూడా ఈ పోటీలను ఆసక్తిగా వీక్షించి, క్రీడాకారుల ప్రతిభను కొనియాడారు.

**క్రీడల ప్రాముఖ్యతపై ప్రతినిధుల స్పందన**

ఈ సందర్భంగా శాప్ ప్రతినిధులు క్రీడల అభివృద్ధిపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**ఐక్యత ఙ క్రమశిక్షణ:** క్రీడల ద్వారా ప్రజాప్రతినిధుల్లో పరస్పర అవగాహన, ఐక్యత మరియు క్రమశిక్షణ పెంపొందుతాయని వారు పేర్కొన్నారు.

**ఉత్సాహభరిత వాతావరణం:** స్టేడియంలో నెలకొన్న క్రీడా వాతావరణం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

**క్రీడాకారుల నిమగ్నత:** పోటీల్లో పాల్గొన్న సభ్యులు ఎంతో ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో ఆటలలో నిమగ్నమవ్వడం విశేషం.ప్రస్తుతం ఈ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా కొనసాగుతోంది.

## వికసిత్ భారత్ 2026 పోస్టర్

# రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్




**కరీంనగర్ :** వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మిని స్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం - కార్యకర్తకు భరోసా ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే

**గోనెగండ్ల :** జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జ్ శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారిని సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమి లుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ మీడియా ఇంచార్జ్ గానిగ బాషా, మండల నాయకులు మాలిక్, రామంజి నేయులు, భాస్కర్, ఉత్తేజ్, దూద్ పీరా, అలి బాషా, హనుమంతు, అదామ్ పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

## పత్రిక ప్రకటన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**రామగుండం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తీవ్ర ఆగ్రహం.

ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి




**జయశంకర్ భూపాలపల్లి :** కుమ్మెర మల్లన్న జాతరలో 2 నెలల పసి పాపను కాలుతో తొక్కి చంపిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడుతూ...కులం పేరుతో కులాహంకరం. కులం అంటే ఏంటో తెలియని వయసు దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు గుడిలోకి అడుగుపెట్టింది అని ఆ తల్లికి ఆమె చేతిలో ఉన్న 2నెలల పాపకు ఈ అగ్రవర్ణ రెడ్ల కులస్తుల సమాజం చేసిన అన్యాయం ఇది అంతే కాకుండా ఈ వ్యవస్తలు ఎవరికోసం పని చేస్తున్నాయి అని మండ్డిపడ్డారు ఆ పాప చావుకు కారణం ముమ్మాటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ హత్యగా ఎరుకల సంఘం తరుపున తీవ్రంగా కండ్డిస్తున్నాం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పాప చావుకు కారణమైన వారిని వెంటనే ఊరి తియ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం లేకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తాం అని హెచ్చరిస్తున్నాం అంతేకాకుండా అధికార పార్టీ అండ ఉందని బీసీ కులాలపై అలాగే ఎస్సి, ఎస్టీ కులస్థులను తక్కువ జాతి కులస్థులని అగ్రవర్ణ కులస్థులు దాడికి దిగితే కాలు కింద వేసి తొక్కుతాం అని హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం !

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 36లోని మెట్రో స్టేషన్ పక్కనే ఉన్న ప్రముఖ వస్త్ర దుకాణం మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపలి భాగంలో ప్రారంభమైన మంటలు అత్యంత వేగంగా భవనం మొత్తానికి విస్తరించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మంటలు మొదట లోపల అంటుకొని ఆ తర్వాత భవనం వెలుపల ఉన్న డెకరేషన్ సెట్టింగ్‌లతోపాటు మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. వస్త్ర దుకాణం కావడంతో లోపల ఉన్న భారీ వస్త్ర నిల్వలు మంటలు త్వరగా వ్యాప్తించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో మెట్రోస్టేషన్ మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఉబ్బందులకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు, మంటలు పక్కనే ఉన్న ఇతర వాణిజ్య భవనాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. భవనం వెలుపలి నుంచి, లోపలి నుంచి నీటిని చిమ్మి మంటలు తీవ్రత తగ్గించారు.

## బిజినెస్

### టీసీఎస్ ఏఐకి భయపడదు




దేశీయ ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కృత్రిమ మేధస్సు (ఏఐ)కి భయపడదని కంపెనీ సీఈఓ కె కృతివాసన్ అన్నారు. కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఏఐ కారణంగా టీసీఎస్ ప్రస్తుత ఆదాయంలో కొంత తగ్గినప్పటికీ ఏఐ టూల్స్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఐ కారణంగా జరిగే మార్పుల కోసం సిద్ధంగా ఉన్నామని, కంపెనీ విధానాల్లోనూ మార్పు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులలో ఏఐని ఉపయోగించమని ఉద్యోగులకు చెబుతున్నాం, దీనివల్ల కంపెనీకి స్వల్పకాలంలో ఆదాయం తగ్గినా సరే ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కంపెనీలో మొత్తం 6 లక్షలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. వారంతా ఏఐ స్కిల్స్ కలిగి ఉండాలని ఆశిస్తున్నాం. యువ ఉద్యోగులతో పోలిస్తే, సీనియర్లు ఏఐని అలవర్చుకోవడం వెనుకబడ్డారని గుర్తించాం. కొత్త టెక్నాలజీ విషయంలో ఉద్యోగాలు పోతాయనే చర్చకు భయపడట్లేదు, దీన్ని అధిగమించేందుకు ఉద్యోగులు కూడా కొంత కష్ట పడాలని కోరుకుంటున్నామని వివరించారు. ఏఐని ఉపయోగించడం అంటే ఓపెన్‌ఏఈకి చెందిన చాట్‌జీపీటీ లాంటి ప్లాట్‌ఫామ్‌లకు సాధారణ ప్రాంప్ట్‌లను ఇవ్వడం మాత్రమే కాదు, దాంతో ఉపయోగపడే పరిష్కారాలను సాధించడం కూడా అని ఆయన పేర్కొన్నారు.

### తగ్గిన బంగారం ధరలు

ఇటీవల కాలంలో బంగారం ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ ఫిబ్రవరి నెల నుంచి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గోల్డ్ ప్రియులు ధరలు తగ్గుతాయేమో అని ఎదురుచూశారు. కానీ వారికి నిరాశే మిగిలింది. ఇవాళ(ఫిబ్రవరి 26) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తుంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర పై రూ.210 తగ్గి రూ.1,61,680గా ఉంది. ఇక ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర పై రూ.200 పతనమై రూ.1,48,200కు చేరింది. ఇక వెండి (రాతిశ్రీలవతీ) ధరలు నిన్నటి ధరలతో పోల్చితే స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర నేడు(గురువారం) రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది.

### మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ రూ. 3,716 కోట్ల ముంబై ఇల్లు అటాచ్




రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి సంబంధించి మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ముంబైలోని పాల్‌హిల్ ప్రాంతంలో ఉన్న రూ.3,716.83 కోట్ల విలువైన 17 అంతస్తుల నివాసం 'అబోడ్'ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ కేసులో అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ దాదాపు రూ.15,700 కోట్లకు పెరిగింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కంపెనీలు రూ. 40 వేల కోట్లకుపైన బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా జరిగిన జప్తు రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్)తో సంబంధం ఉన్న కేసులో భాగంగా జరిగింది. కాగా, నేడు(ఫిబ్రవరి 26) అనిల్ అంబానీ మరోసారి ఢిల్లీలో ఈడీ విచారణకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసు కింద అనిల్ అంబానీ స్టేట్‌మెంట్ నమోదు చేసేందుకు 2025, ఆగస్టులో ఆయన మొదటిసారిగా ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు.

# ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ఫ్రాడ్ వ్యవహారంలో మాజీ మేనేజరే కీలక సూత్రధారి




ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో జరిగిన రూ. 590 కోట్ల భారీ మోసంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకు చండీగఢ్ బ్రాంచ్‌లో జరిగిన ఈ ఫ్రాడ్ వెనుక మాజీ బ్రాంచ్ మేనేజర్ హస్తం ఉందని, హర్యానా ప్రభుత్వ విభాగాల ఖాతాల నుంచి నిధులు మాజీ మేనేజర్ భార్య, బావమరిది నడుపు తున్న కంపెనీకి చెందిన ఖాతాలోకి మళ్లించారనేగ్భ్రాంతి కరమైన వివరాలు దర్యాప్తులో తేలాయి. హర్యానా అవినీతి నిరోధక విభాగం ఈ కేసులో ఇప్పటివరకు మాజీ బ్రాంచ్ మేనేజర్ రిభవ్ రిషి, బ్యాంకు మాజీ రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, రిభవ్ భార్య స్వాతి సింగ్లా, ఆమె సోదరుడు అభిషేక్ సింగ్లాలను అరెస్టు చేసింది. ఈ మొత్తం వ్యవహారంలో బ్యాంకు మాజీ మేనేజరే సూత్రధారి అని అధికారులు గుర్తించారు. బ్యాంకు కార్యకలాపాల్లో అవకతవకలు సృష్టించి ప్రభుత్వ నిధులను అతడు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు స్పష్టమైంది. అవినీతి నిరోధక విభాగం డైరెక్టర్ జనరల్ ఎఎస్ చావ్లా మాట్లాడుతూ.. రిభవ్, అభయ్ ఈ కేసులో ప్రధాన నిందితులు. వారిద్దరూ ఆరు నెలల క్రితమే ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు నుంచి తమ ఉద్యోగాలను వీడారని చెప్పారు. రిభవ్ రిషి ప్రస్తుతం ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. 2025, సెప్టెంబర్‌లో హర్యానా ముఖ్యమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన పథకానికి సంబంధించిన నిధుల జమ కోసం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుతో పాటు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఆ రాష్ట్ర అధికారులు రెండు అకౌంట్లు తెరిచారు. మొదట్లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులు రూ. 50 కోట్లను, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రూ. 25 కోట్లు డిపాజిట్ చేశారు. ఆ తర్వాతే బ్రాంచ్ మేనేజర్‌గా ఉన్న రిభవ్ రిషి, రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, హర్యానా ప్రభుత్వ శాఖ ఖాతాలను దుర్వినియోగం చేశారు. అనధికార లావాదేవీలు నిర్వహించి, సరైన అనుమతి లేకుండా రికార్డులను తారుమారు చేశారు. పెద్ద మొత్తంలో అంటే దాదాపు రూ. 300 కోట్లు ప్రభుత్వానికి చెందినన ఖాతాల నుంచి వీరు స్వస్తిక్ దేశ్ ప్రాజెక్ట్స్ అనే ప్రైవేట్ కంపెనీకి బదిలీ చేశారు. ఈ కంపెనీ రిభవ్ భార్య, ఆమె సోదరుడికి చెందినదని సమాచారం. అక్కడి నుంచి, డబ్బును ఇతర షెల్ కంపెనీలకు తరలించారు. దీనివల్లే ఈ ఫ్రాడ్‌ను వెంటనే గుర్తించడం కష్టమైంది. అయితే, ప్రభుత్వ పథకానికి సంబంధించిన నిధుల వినియోగంపై హర్యానా రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో ఈ బ్యాంకుల్లోని అకౌంట్లను క్లోజ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఖాతాల్లోని సొమ్మును వడ్డీతో కలిపి బదిలీ చేయాలని బ్యాంకులకు లేఖలు పంపారు. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అకౌంట్లోని సొమ్మును హర్యానా ప్రభుత్వానికి బదిలీ చేసి, ఆ అకౌంట్‌ను క్లోజ్ చేశారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాత్రం ప్రక్రియను ఆలస్యం చేసింది. దీనిపై బ్యాంకు నుంచి సరైన స్పందన లేకపోవడం విచారణ కమిటీ వేయగా, వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నిందితులు సొమ్మునంతా షెల్ కంపెనీలకు ట్రాన్స్‌ఫర్ చేశారని తేలింది. బ్యాంకులో జరిగిన నిర్వహణా లోపాలతో అనుమానం ఉన్న లావాదేవీలను పరిశీలించడంతో, ప్రభుత్వ అకౌంట్లలోని మొత్తం రూ. 590 కోట్ల వరకు నిధులను దారి మళ్లించారనే విషయం బయటపడింది.

## మారని ట్రంప్ తీరు.. సోలార్ ప్యానెల్స్‌పై 126 శాతం టారిఫ్

ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని గురించి ఇరుదేశాలు అధికారిక ప్రకటన కూడా చేశాయి. అయితే, భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు మాత్రం మారడంలేదు.తాజాగా మరోసారి భారీ టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం దిగుమతి సుంకాల్ని విధిస్తున్నట్లు వెల్లడించారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా ఈ స్థాయి రేటు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సోలార్ తయారీ రంగంలో అన్యాయమైన పద్ధతిలో సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికా స్థానిక తయారీదారులు నష్టపోతున్నారని అమెరికా వాణిజ్య విభాగం చెబుతోంది. సులభంగా చెప్పాలంటే, భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్యానెల్స్ ధరలు, అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని అర్థం. అందుకే అమెరికా భారత సోలార్ ప్యానెల్స్‌పై భారీ టారిఫ్ విధించింది. మనదేశంతో పాటు మరో రెండు దేశాలపైనా ట్రంప్ టారిఫ్ విధించారు. ఇండోనేసియా సోలార్ ఉత్పత్తులపై 143 శాతం, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే మన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడింది. దీనివల్ల బుధవారం స్టాక్ మార్కెట్లలో సోలార్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా వారీ ఎనర్జీస్ 11 శాతం, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, విక్రమ్ సోలార్ లిమిటెడ్ ఒక్కోటి 6 శాతం, సోలెక్స్ ఎనర్జీ లిమిటెడ్ 8 శాతం, వెబ్‌సోల్



ఎనర్జీ సిస్టమ్ లిమిటెడ్ 7 శాతం మేర క్షీణించాయి.

## స్పోర్ట్స్

# ఆశలు సజీవం.. జింబాబ్వేపై భారత్ భారీ విజయం

**సమిష్టిగా బాదిన బ్యాటర్లు**
**అభిషేక్, హార్దిక్ అర్ధ శతకాలు**
**బెన్నెట్ పోరాటం వృథా**



**చెన్నై:** పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు జూలు విదిల్చింది. సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయం అవసరమైన వేళ.. చెన్నైలో జరిగిన గ్రూప్-1 సూపర్-8 మ్యాచ్‌లో జింబాబ్వేను 72 పరుగుల తేడాతో ఓడించి ఆ ఆశలను సజీవంగా ఉంచుకుంది. బ్యాటర్లు సమిష్టిగా బాదడంతో ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా.. 20 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల రికార్డు స్కోరు చేసింది.
అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55, 4 ఫోర్లు, 4 సిక్సులు), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 50 నాటౌట్, 4 సిక్సులు), తిలక్ వర్మ (16 బంతుల్లో 44 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సులు) వీరవిహారం సృష్టించారు. రికార్డు ఛేదనలో జింబాబ్వే.. బ్రియాన్ బెన్నెట్ (58 బంతుల్లో 93 నాటౌట్, 8 ఫోర్లు, 6 సిక్సులు) పోరాటంతో 20 ఓవర్లకు 184/6 రన్స్ చేసింది. సికందర్ రజా (21 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్సులు) అతడికి అండగా నిలిచాడు. బ్యాట్‌తో సత్తాచాటిన టీమ్‌ఇండియా.. బంతితో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడింది.

**బెన్నెట్ పోరాటం**

రికార్డు ఛేదనలో మెరుపులేమీ లేకపోయినా జింబాబ్వే బ్యాటర్లను ఔట్ చేసేందుకు భారత బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. బుమ్రాతో పాటు స్పిన్నర్లు వరుణ్, అక్షర్ సైతం తీవ్రంగా నిరాశపరిచారు. పవర్ ప్లేలో ఆ జట్టు వికెట్లేమీ కోల్పోకుండా పట్టుదలగా ఆడింది. 2 సిక్సులు కొట్టిన మరుమాని (20), బెన్నెట్ తొలి వికెట్‌కు 44 రన్స్ జోడించారు. పవర్ ప్లే తర్వాత అక్షర్.. మరుమానిని బోల్తా కొట్టించి తొలి వికెట్ పడగొట్టాడు. కానీ అతడే వేసిన 9వ ఓవర్లో బెన్నెట్.. 6, 4, 6తో 19 రన్స్ రాబట్టాడు.
వరుణ్ తన రెండో ఓవర్లో మైయర్స్ (6)ను వెనక్కి పంపాడు. అయితే బెన్నెట్.. బుమ్రా ఓవర్లో సిక్స్‌తో టోర్నీలో మూడో హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. ఇక అక్కడ్నుంచి రజా అండతో భారత బౌలర్లను ఆటాడుకున్నాడు. దూబె ఓవర్లో 6, 4, 4, 6తో ఏకంగా 26 రన్స్ వచ్చాయి. రజా, బెన్నెట్ మూడో వికెట్‌కు 72 రన్స్ జోడించి ఆ జట్టును భారీ ఓటమి నుంచి తప్పించారు. బెన్నెట్ ఆఖర్లో 3 పరుగుల తేడాతో సెంచరీని కోల్పోయాడు.

**ఎవ్వరూ తగ్గలే..**

తప్పక గెలవాల్సిన మ్యాచ్ అవడంతో క్రీజులోకి వచ్చిన భారత బ్యాటర్లందరూ దూకుడుగానే ఆడారు. ఎక్కువసేపు క్రీజులో లేకున్నా రెండు భారీ సిక్సులు, ఓ బౌండరీతో శాంసన్ (24) ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించాడు. తన శైలికి భిన్నంగా ఆరంభంలో ఆచితూచి ఆడిన అభిషేక్.. శాంసన్ నిష్క్రమణ తర్వాత బ్యాట్‌కు పనిచెప్పాడు. ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 38, 4 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 72 రన్స్ జతచేశాడు. బెన్నెట్ 9వ ఓవర్ రెండో బంతికి లాంగాన్ మీదుగా అభిషేక్ కొట్టిన సిక్స్‌తో టీమ్‌ఇండియా వంద పరుగుల మైలురాయిని అందుకుంది. రజా ఓవర్లో సింగిల్‌తో ఈ టోర్నీలో అతడు తొలి అర్ధ శతకాన్ని అందుకున్నాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న ఇషాన్.. రజా ఓవర్లో 4,6 బాదినా నాలుగో బంతికి గరవకు క్యాచ్ ఇచ్చాడు. వస్తూనే బౌండరీతో పరుగుల వేటను మొదలెట్టిన సూర్య (13 బంతుల్లో 33, ఫోర్లు 3 ఫోర్లు, 2 సిక్సులు).. మపొస ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. కానీ అదే ఓవర్లో ఐదో బంతికి లాంగాన్‌లో అభిషేక్ ఇచ్చిన క్యాచ్‌ను రజా ఒడిసిపట్టుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో సూర్య నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన తిలక్‌తో కలిసి హార్దిక్ జింబాబ్వే బౌలర్లను ఆటాడుకున్నారు. 15 ఓవర్లకే 176/4తో ఉన్న టీమ్‌ఇండియా.. ఆఖరి ఐదు ఓవర్లలో 80 రన్స్ రాబట్టింది.

**సెమీస్ రేసు ఇలా..**

ఈ విజయంతో గ్రూప్-1 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌తో కలిసి 2 పాయింట్లతో భారత్ సమంగా ఉన్నా నెట్స్ రేట్ విషయంలో విండీస్(o1.791) టీమ్‌ఇండియా (-0.100) కంటే మెరుగ్గా ఉండి రెండో స్థానంలో నిలిచింది. రెండు ఓటములతో జింబాబ్వే టోర్నీ నుంచి నిష్క్రమించగా దక్షిణాఫ్రికా సెమీస్‌కు అర్హత సాధించింది. వచ్చే ఆదివారం వెస్టిండీస్‌తో జరుగబోయే మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారు గ్రూప్-1 నుంచి సెమీస్‌కు అర్హత సాధిస్తారు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రైద్దతే మాత్రం అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. 2 ఈ మెగా టోర్నీ చరిత్రలో ఇదే రెండో అత్యుత్తమ స్కోరు. మొదటి స్థానంలో శ్రీలంక (2007లో కెన్యాపై 260/6) ఉంది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లకు 256/4 (అభిషేక్ 55, హార్దిక్ 50లి, రజా 1/29, మపొస 1/40);
జింబాబ్వే: 20 ఓవర్లకు 184/6 (బెన్నెట్ 97లి, రజా 31, అర్ష్‌దీప్ 3/24, అక్షర్ 1/35)

### సెమీస్‌లో సఫారీలు.. వెస్టిండీస్‌పై భారీ విజయం.. మార్క్మ్ కెప్టెన్ ఇన్నింగ్స్



**అహ్మదాబాద్:** పొట్టి ప్రపంచకప్‌లో టైటిలే లక్ష్యంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా అపజయమన్నదే లేకుండా సాగుతున్నది. గ్రూప్-1లో భాగంగా అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఆ జట్టు.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా సారథి ఎయిడెన్ మార్క్మ్ (46 బంతుల్లో 82 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సులు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు క్వింటన్ డికాక్ (24 బంతుల్లో 47, 4 ఫోర్లు, 4 సిక్సులు), రియాన్ రికెల్టన్ (28 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపులతో 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఊదేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు.. లుంగి ఎంగిడి (3/30), రబాడా (2/22), బాష్ (2/31) ధాటికి 83 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయినా లోయరార్డర్‌లో రొమారియా షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సులు), జేసన్ హోల్డర్ (31 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్సులు) ఆదుకోవడంతో 176/8 రన్స్ చేసింది. మార్క్మ్‌క్రు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

**ఓపెనర్ల దంచుడు**

బౌండరీతో ఛేదనను ప్రారంభించిన సఫారీల విజయం పవర్ ప్లేలోనే దాదాపుగా ఖాయమైంది. మార్క్మ్ తొలి బంతి నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా క్రీజులో కుదురుకున్నాక డికాక్ కూడా అదే బాటలో నడిచాడు. జోసెఫ్ 6వ ఓవర్లో అతడు.. 6, 4, 6తో అలరించాడు. మోటీ ఓవర్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఛేజ్ 8వ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. చివరి బంతికి హోల్డర్ చేతికి చిక్కడంతో 95 పరుగుల వద్ద సఫారీలు తొలి వికెట్ కోల్పోయారు. మోటీ ఓవర్లో సింగిల్‌తో 27 బంతుల్లోనే మార్క్మ్ ఈ టోర్నీలో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఛేజ్ ఓవర్లో మార్క్మ్ రెండు, రికెల్టన్ ఒక సిక్స్ బాదడంతో లక్ష్యానికి చేరువైన ఆ జట్టు.. హోల్డర్ 17వ ఓవర్లో బౌండరీతో ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది.


**లోయరార్డర్ ఆదుకోవడంతో..**

ఎంగిడి, రబాడా ధాటికి విండీస్ టాపార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. హోప్ (16), కింగ్ (21), హెట్‌మెయర్ (2), పావెల్ (9), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12) దారుణంగా నిరాశపరిచారు. 10.2 ఓవర్లలో 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్.. పోరాడగలిగే స్కోరు చేసిందంటే అది హోల్డర్, షెఫర్డ్ చలవే. ఈ ఇద్దరూ సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి 8వ వికెట్‌కు 57 బంతుల్లోనే 89 రన్స్ జోడించారు.

**సంక్షిప్త స్కోర్లు**

వెస్టిండీస్: 20 ఓవర్లకు 176/8 (షెఫర్డ్ 52లి, హోల్డర్ 49, ఎంగిడి 3/30, బాష్ 2/31);
దక్షిణాఫ్రికా: 16.1 ఓవర్లకు 177/1 (మార్క్మ్ 82లి, డికాక్ 47, ఛేజ్ 1/46)


# విరోష్.. పెళ్లి జోష్..
# అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం

## 'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం

## బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం



విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు.

'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది.

రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు.

వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి. పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.

బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనశ్శాంతిని ఇచ్చే ఇల్లు తనే అని నాకు అర్థమైంది' అంటూ విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తం చేశారు.



# కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న వైష్ణవి

'బేబీ' చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది వైష్ణవి చైతన్య. ఫస్ట్ మూవీతోనే క్లాసిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ..ప్రస్తుతం వరుస మూవీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'ఎపిక్' ఒకటి. ఈ సినిమాతో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండతో జతకట్టబోతుండగా.. మూవీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ బ్యూటీ కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. హాట్‌స్పాట్ డైరక్టర్ విఘ్నేష్ కార్తీక్‌తో జివి ప్రకాష్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఫీమేల్ లీడ్ కోసం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్నీ పనులు కంప్లీట్ కాగా.. త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారు మేకర్స్. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. వైష్ణవి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే!!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ రివేంజ్ రొమాంటిక్ లవ్ స్టోరీ 'డెకాయిట్'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'రూబారూ' ప్రోమో రిలీజ్ చేశారు. 'జూలీయట్.. నువ్వు ఉంటావు కదా' అని స్టార్ట్ అయిన ఈ ప్రమోలో అడివి శేష్, మృణాల్ ఇన్నోసెంట్ లుక్స్ ఆకట్టుకుంటుండగా.. ఫైనల్‌గా అడివి శేష్ జైల్లో ఉన్నట్లు చూపిస్తూ ప్రోమో కట్ చేశారు. ఈ ప్రోమోను సోషల్ మీడియా వేదికగా హీరో అడివి శేష్ షేర్ చేస్తూ.. 'జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే' అనే ట్యాగ్‌ను జోడించి ఆసక్తిని పెంచాడు. కాగా.. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో.. ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్, సునీల్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య 'డెకాయిట్' చిత్రం ఉగాది కానుకగా మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# జాంబీల హంగామా మళ్లీ మొదలు

'జాంబీ రెడ్డి' అనే సరికొత్త ప్రయోగంతో హీరోగా ఎంట్రీ ఇచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజా సజ్జా.. ప్రజెంట్ బాక్సాఫీస్ వద్ద వరుస బ్లాక్ బస్టర్స్‌తో సంచలనం సృష్టిస్తున్నాడు.పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్న ఈ యువ హీరో.. ఇప్పుడు తన కెరీర్‌లో ఫస్ట్ హిట్ ఇచ్చిన జోనర్‌లో మళ్లీ అడుగుపెడుతున్నాడు. తెలుగులో మొదటి జాంబీ సినిమాగా తెరకెక్కి రికార్డు క్రియేట్ చేసిన 'జాంబీ రెడ్డి'కి సీక్వెల్‌గా ఇప్పుడు 'జాంబీ రెడ్డి 2' పట్టాలెక్కడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా.. మొదటి భాగం (జాంబీ రెడ్డి)కి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని ఓ సర్‌ప్రైజింగ్ డైరెక్టర్ హ్యాండిల్ చేయబోతున్నారని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో జాంబీల హంగామా మామూలుగా ఉండబోదని తెలుస్తుండగా.. ఈ ఎగ్జైటింగ్ న్యూస్‌తో ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,